RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి : 13 సంచిక : 283 | మంగళవారం, మార్చి 24 2026 | ఎడిటర్ : బట్టు లక్ష్మీనారాయణ. | పేజీలు : 6 వెల : రూ. 5.00

Hyderabad, Vijayawada, Vishakapatnam Tirupathi, Ananthapuram,Guntur,Nellor,Ongole,kadapa, Medak, Sangareddy, Siddipet, Nalagonda, Karimnagar,

## మూసీ అభివృద్ధిని ఆపేస్తాం అనకండి


- మూసీ ప్రక్షాళనకు రాజకీయ రంగు ఎందుకు
- కావాలంటే ఆ ముగ్గురితో ప్రత్యేక కమిటీ
- ప్రత్యేక ప్రణాళిక ప్రకారం ముందుకెళ్తున్నాం
- మానవ తప్పిదాల వల్లే ఇవాళ అనేక సమస్యలు వస్తున్నాయి
- దూరం తగ్గించేందుకు మూసీపై ఎలివేటెడ్ కారిడార్లు వేస్తాం
- శాసనమండలిలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన



**హైదరాబాద్, మార్చి 23 :** తెలంగాణ రూపురేఖలు మార్చేందుకే క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ తీసుకొస్తున్నామని ముఖ్యమంత్రి రేవ ంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కాలుష్యకారక పరిశ్రమలను బయ టకు తరలిస్తామని తెలిపారు. (సోమవారం) శాసనమండలిలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. నగరంలో ఉన్న పరిశ్రమలను తరలిస్తే.. ఆ భూములను మల్టీజోన్స్‌గా వినియోగించుకోవచ్చని వివరించారు. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ఎందుకు సహ కరించలేదని ప్రశ్నించారు. కేంద్రం ప్రభుత్వం సూచన మేరకే మెట్రోను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. రూ.15 వేల కోట్ల తో మెట్రోను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ఏ రాష్ట్ర ంలోనైనా ఎయిర్‌పోర్టులకు మెట్రో కనెక్టివిటీ ఉంటుందని.. కానీ తెలంగాణలో అలాంటి పరిస్థితి లేదని తెలిపారు. జూన్, జులై లోపు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. అసత్య ప్రచారాలు చేయొద్దు. పంజాగుట్ట, హైటెక్ సిటీ, జూబ్లీహిల్స్‌లో ఎలివేటెడ్ కారిడార్లు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మెట్రో విస్తరి స్తామని తెలిపారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా బేగంపేట ఎయిర్‌పోర్టు మధ్య నుంచి అండర్‌పాస్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. సిగ్నల్స్ దగ్గర వాహనాలు ఆగకుండా వెళ్లాలనేదే తమ ఆలోచన అని చెప్పుకొచ్చారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణలే కొన్ని ప్రమాదాలకు కారణమని అన్నారు. చిరు వ్యాపారులకు ఇబ్బంది ఉన్నా ఆక్రమణలు తొలగిస్తామని స్పష్టం చేశారు. ఢిల్లీ మాదిరిగా కాలుష్య నగరం కాకూడదనే హిల్ట్ పాలసీ తీసుకువచ్చామని వివరించారు. ప్రతిపక్షాల నేతలు హిల్ట్‌పాలసీ పైనా ఆరోపణలు.. అసత్య ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు. అభివృద్ధికి అడ్డంకులు సృష్టించొద్దని కోరారు. నగరం నుంచి బయటకు వెళ్లేందుకే ఎలివేటెడ్ కారిడార్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం. మూసీ ప్రాజెక్టుతోపాటు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం జరుగుతుందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎలివేటెడ్ కారిడార్లకు ఎక్కువ భూమి కూడా అవసరం లేదని క్లారిటీ ఇచ్చారు. గతంలో మాదిరిగా నచ్చితే నజరానా. లేకుండా జరిమానా విధానం ఉండదని చెప్పుకొ చ్చారు. గుడ్ గవర్నెన్స్ కాదు.. మాది స్మార్ట్ గవర్నెన్స్ అని వ్యాఖ్యానించారు. అనేక సంస్కరణలు తీసుకొస్తున్నాం.. సహకరి ంచాలని సూచించారు. ప్రతిపక్షాల నేతలు అభివృద్ధిని అడ్డుకో వాలని చూడొద్దని.. ఏవైనా సూచనలు ఉంటే ఇవ్వండి.. స్వీకరిస్తామని పేర్కొన్నారు. మూసీ ప్రక్షాళన అత్యంత అవసరమని తెలిపారు. మూసీ కాలుష్యంతో నల్గొండ జిల్లా ప్రజలు నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండిం చిన పంటలు కూడా తినే పరిస్థితి లేదని అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను మేం తీసుకురా లేదని..కేసీఆర్ హయాంలో తీసుకొచ్చిన విధానాన్నే తాము కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. గుజరాత్‌లో సబర్మతి ప్రక్షాళనకు కాంగ్రెస్ సహకరించిందని ప్రస్తావించారు. హైదరాబాద్‌లో మూసీ ప్రక్షాళనకు రాజకీయ రంగు ఎందుకు? అని ప్రశ్నించారు. ఎవరినీ నిరాశ్రయులను చేయం.. పునరావాసం కల్పిస్తామని భరోసా కల్పించారు. అడ్డుకోవడం తప్పించి.. ఏ సలహా ఇచ్చినా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎవరికీ నష్టం కలిగించం.. బాధితులందరినీ ఆదుకుంటామని మాటిచ్చారు. మూసీ పరివాహకంలో ఉన్న అందరికీ మెరుగైన వసతులు కల్పిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి. హైదరాబాద్‌లో వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులకు ఇబ్బందులు తప్పట్లేదని తెలిపారు.

### విశాఖ ఉక్కు కంటే పెద్దది

## లక్ష మందికి ఉపాధి




**అనకాపల్లి జిల్లా :** ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో సరికొత్త చరిత్రకు పునాది పడింది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేటలో దేశంలోనే అతిపెద్ద గ్రీన్ ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం భూమిపూజ చేశారు. ఆర్సెల్లార్ మిట్టల్ మరియు నిప్పన్ స్టీల్ సంయుక్తంగా సుమారు రూ.1.36 లక్షల కోట్ల భారీ పెట్టుబడితో చేపడుతున్న ఈ మెగా ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమంలో కేంద్ర మంత్రి కుమారస్వామి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ మరియు ఆర్సెల్లార్ మిట్టల్ అధినేత లక్ష్మీ మిట్టల్ పాల్గొన్నారు. విశాఖ ఉక్కు కంటే పెద్దది.. లక్ష మందికి ఉపాధిఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. “ఉత్తరాంధ్రలోని నక్కపల్లిలో ఈరోజు కొత్త చరిత్ర సృష్టించబోతున్నాం. ఇది విశాఖ ఉక్కు కర్మాగారం కంటే పెద్ద ఫ్యాక్టరీ. ఏపీ సత్తాను ప్రపంచానికి చాటిచెప్పే పరిశ్రమ ఇది” అని ఆనందం వ్యక్తం చేశారు. దాదాపు 5,465 ఎకరాల్లో విస్తరించి ఉండే ఈ ప్లాంట్ ద్వారా ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా లక్ష మందికి ఉపాధి లభిస్తుందని ఆయన వెల్లడించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న వేగవంతమైన నిర్ణయాలను సీఎం ప్రస్తావించారు. “మేం ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి ఇప్పుడు ‘స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్’ వైపు వెళ్తున్నాం. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా రికార్డు స్థాయిలో ఇక్కడ భూసేకరణ పూర్తి చేశాం” అని చెప్పారు. ఈ ప్రాజెక్టును రెండు దశల్లో పూర్తి చేస్తామని, 2028 డిసెంబర్ నుంచే ఇక్కడ ఉక్కు ఉత్పత్తి ప్రారంభమవుతుందని ప్రకటించారు. భూములిచ్చిన రైతులకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మోదీ సహకారం.. పవన్ మద్దతుప్రధాని మోదీ సహకారం వల్లే ఈ భారీ పరిశ్రమ సాధ్యమైందని, అలాగే తాను తలపెట్టిన ప్రతి పనికి బేషరతుగా మద్దతు ఇస్తున్న పవన్ కళ్యాణ్‌కు ధన్యవాదాలు తెలుపుతున్నానని చంద్రబాబు అన్నారు. ఈ ప్రాజెక్టును రాష్ట్రానికి తీసుకురావడంలో ప్రణాళికాబద్ధంగా పనిచేసిన మంత్రి లోకేష్‌ను ఆయన అభినందించారు. ఇప్పటికే రాష్ట్రం రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులను సాధించిందని, రాబోయే మూడేళ్లలో 22 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు.

## పశ్చిమాసియా సంక్షోభంపై

### పార్లమెంటులో ప్రధాని మోదీ ప్రసంగం

**న్యూఢిల్లీ, మార్చి 23:** పశ్చిమాసియాలో (ఇరాన్-ఇజ్రాయెల్) యుద్ధం తీవ్రరూపం దాల్చుతున్న నేపథ్యంలో, భారత ప్రధాని నరేంద్ర మోదీ నేడు లోక్‌సభలో కీలక ప్రసంగం చేయనున్నారు. ఈ సంక్షోభం వల్ల భారత్‌పై పడే ప్రభావం, దౌత్యపరమైన వ్యూహాలు, భారత పౌరుల భద్రతపై ఆయన స్పష్టత ఇవ్వనున్నారు. ముడి చమురు ధరల పెరుగుదల, సరఫరాపై ప్రధాని ప్రకటన చేసే అవకాశం ఉంది. శాంతి పునరుద్ధరణకు భారత్ చేస్తున్న కృషి గురించి కూడా ప్రధాని పార్లమెంట్ కు వివరించబోతున్నారు. గత కొద్ది రోజులుగా ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న దాడుల వల్ల ప్రపంచ శాంతికి విఘాతం కలుగుతోందని భారత్ ఇప్పటికే ఆందోళన వ్యక్తం చేసింది. ముఖ్యంగా టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులు, ప్రతిచర్యగా ఇరాన్ క్షిపణి ప్రయోగాలు పశ్చిమాసియాను మునుపెన్నడూ లేని విధంగా అస్థిరపరిచాయి. యుద్ధం వల్ల ఎవరూ గెలవరని, కేవలం చర్చల ద్వారానే పరిష్కారం సాధ్యమని ప్రధాని పునరుద్ఘాటించే అవకాశం ఉంది. గల్ఫ్ దేశాలలో నివసిస్తున్న లక్షలాది మంది భారతీయుల భద్రతపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆయన వివరించనున్నారు. ముడి చమురు ధరల పెరుగుదల, సరఫరా గొలుసులో తలెత్తే అంతరాయాలను ఎదుర్కోవడానికి భారత్ సిద్ధంగా ఉందని ప్రధాని భరోసా ఇవ్వనున్నారు. యుద్ధ బాధితులకు మానవీయ సహాయం అందించే విషయంలో భారత్ తన బాధ్యతను



నెరవేరుస్తుందని ప్రధాని స్పష్టం చేయనున్నారు. మరోవైపు, విపక్షాలు చమురు ధరలు పెరిగితే సామాన్యుడిపై పడే భారం గురించి ప్రభుత్వం నుండి స్పష్టత కోరుతున్నాయి. దీనిపై ప్రధాని తన ప్రసంగంలో సమాధానమిచ్చే అవకాశం ఉంది. ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా, గ్లోబల్ సౌత్ దేశాలకు ప్రతినిధిగా, ఈ సంక్షోభాన్ని పరిష్కరించడంలో భారత్ ఎటువంటి మధ్యవర్తిత్వం వహించబోతోందనేది అంతర్జాతీయంగా ఆసక్తి రేకెత్తిస్తోంది. పశ్చిమాసియాలో శాంతి పునరుద్ధరణకు భారత్ తన వంతు కృషి చేస్తుందని ప్రధాని మోదీ తన ప్రసంగం ద్వారా ప్రపంచ దేశాలకు సందేశం ఇచ్చే అవకాశం ఉంది.

### 5 రోజులు దాడులు చేయబోమని

## ట్రంప్ కీలక ప్రకటన



**అమెరికా :** ఇరాన్‌పై దాడులకు సంబంధించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. హర్మూజ్ జలసంధిని తెరవాల ంటూ ఇరాన్‌కు విధించిన 48 గంటల గడువుపై వెనక్కి తగ్గారు. రెండ్రోజులుగా ఇరా న్‌తో చర్చలు ఫలవంతంగా జరగడంతో దాడ ులను విద్యుత్, ఇంధన సదుపాయాలపై దాడు లను ఐదు రోజులు వాయిదా వేస్తున్నట్లు ప్రకటి ంచారు. ఈ నిర్ణయంపై స్పందించిన ఇరాన్ ట్రంప్ భయపడ్డారని ఎద్దేవా చేసింది. తాము ప్రత్యక్ష్యంగా, పరోక్షంగా ఎలాంటి చర్చలు జరపలేదని స్పష్టంచేసింది. ట్రంప్ నిర్ణయంతో ముడిచమురు ధర అమాంతం పడిపోయింది. హర్మూజ్ జలసంధిని తెరవాలంటూ ఇరాన్‌కు విధించిన 48 గంటల డెడ్‌లైన్‌ను ట్రంప్ వాయిదా వేశారు.

### ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు

## హైకోర్టు నోటీసులు





**హైదరాబాద్, మార్చి 23:** ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. దానం నాగేందర్ పార్టీ మారలేదంటూ తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టులో బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి సవాల్ చేశారు. దీనిపై సోమవారం విచారణ జరిపిన హైకోర్టు ఎమ్మెల్యే దానం నాగేందర్‌తో పాటు అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు నోటీసులు జారీ చేసింది. నాలుగు వారాల్లో వివరణ ఇవ్వాలని వారిని హైకోర్టు ఆదేశించింది. ఈ కేసు విచారణను ఏప్రిల్ 16వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. 2023 ఏడాది చివరిలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఖైరతాబాద్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా దానం నాగేందర్ బరిలో దిగి గెలిచారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుచుకుంది. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయింది. ఆ తర్వాత సీఎం రేవంత్ రెడ్డి చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్‌లో భాగంగా పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతోపాటు ఆ పార్టీలోని ముఖ్య నేతలంతా కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలంటూ అసెంబ్లీ స్పీకర్‌ను బీఆర్ఎస్ పార్టీ అగ్రనేతలు కోరారు. దీనిపై స్పీకర్ విచారణ చేపట్టకపోవడంతో.. వారు కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఆదేశాల మేరకు స్పీకర్ విచారణ జరిపి.. ఎవరూ పార్టీ ఫిరాయింపునకు పాల్పడలేదని తేల్చి చెప్పారు. ఈ నేపథ్యంలో దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలంటూ బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. 2024లో జరిగిన లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీఫారమ్ తీసుకుని ఎంపీగా దానం నాగేందర్ ఎన్నికల బరిలో దిగారని బీజేపీ ఎమ్మెల్యే పిటిషన్ దాఖలు చేశారు. ఆయన తీసుకున్న జీతభత్యాలను వెనక్కి తీసుకోవాలంటూ కోర్టులో బీజేపీ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు.

## నా... మాట!

తెలంగాణ సమాజమా,చరిత్ర మనల్ని క్షమించదు!
1200 మంది వీరులు ఆత్మబాలిదానాలు చేసుకోని రాష్ట్రాన్ని సాధిస్తే..
మనం నోట్లకు ఓట్లు అమ్ముకొని,
రాష్ట్రాన్ని పాలించమని రబందుల చేతికి రాజ్యాధికారన్ని అప్పచెప్పుతున్నాం..
ఇయ్యాల అగ్రకులాల పరిపాలన అవినీతికి పట్టాం కడుతుంది..
తెలంగాణలో అపారమైన భూములను కుళ్ళగొట్టి లక్షల ఎకరాలు దోచుకుంటున్నారు..
దొంగలు దొంగలాంటే భుజాలు తరుముకుంటున్నారు!
గతనాయకులు చేసిన అవినీతి భయట పెట్టేందుకు కాలయాపన చేస్తున్నారు..
బహుజన వర్గాల నాయకులను మనకు అండగా ఉంటారని చట్టసభల్లోకి పంపిస్తే..
దోరలకు, దొంగ ముండాకొడుకులకు ఊడిగం చేస్తున్నారు..
ఒక్కరోజన్నా ప్రజాసమస్యలను పట్టించుకున్నా పాపాన పోలేదు..
లీడర్లు మాయ మాటలతోనే కోటలు కడుతున్నారు..
ప్రభుత్వాలు అధికారం కోసం ఉచితాలు ప్రకటించి,
రాష్ట్రాన్ని అప్పుల్లో నెట్టుతున్నారు..
ఇప్పటికైనా మనం మాయలోనుండి,
మేలుకోనక పోతే నిజంగా మనల్ని చరిత్ర క్షమించదు..

పెద్దపల్లి రాజన్న... : 9848174314

### తమిళనాడులో ఎన్డీయే సీట్ల పంపకాల ఖరారు

## అన్నాడీఎంకేకు 170, బీజేపీకి 27 సీట్లు



**చెన్నై:** తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో సీట్ల పంప కాలను నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ సోమ వారంనాడు పూర్తి చేసింది. ఆల్ ఇండియా అన్నా ద్రవిడ మున్నేట్ర కళగం ప్రధాన కార్య దర్శి ఎడప్పాడి కె పళనిస్వామి, బీజేపీ ఎన్నికల ఇన్‌ఛార్జి, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ సమక్షంలో సీట్ల పంపకాలు ఖరారయ్యాయి. చెన్నైలోని అన్నాడీఎంకే ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో బీజేపీ తమిళనాడు విభా గం చీఫ్ నయనార్ నాగేంద్రన్, పీఎంకేఅధ్యక్షు డు అన్బుమణి రామదాస్, అమ్మ మక్కల్ మున్నే ట్ర కళగం( ప్రధాన కార్యదర్శి టీటీవీ దినకర్ కూడా పాల్గొన్నారు. పంపకాలు ఇలా. సీట్ల పంప కాల ఒప్పందం ప్రకారం.. రాష్ట్రంలోని మొత్తం 234 స్థానాలకు 27 స్థానాల్లో బీజేపీ పోటీ చేయనుంది. 2021లో బీజేపీకి కేటాయించిన సీట్ల కంటే 7 సీట్లు ఎక్కువగా ఈసారి కేటాయి ంచారు. పీఎంకేకు 18, ఏఎంఎంకేకు 11 సీట్లు కేటాయించారు. అన్నాడీఎంకేకు సింహభాగం సీట్లు లభించాయి. 170కి పైగా సీట్లలో అన్నాడీఎంకే పోటీ చేయనుంది. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం: పీయూష్ గోయల్సీట్ల పంపకాలపై కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ, తామంతా ఒక కుటుంబమని, కలిసికట్టుగా విజయం కోసం పోరాతామని చెప్పారు. 27 సీట్లతో తాము సంతృప్తిగా ఉన్నామని తెలిపారు. రాష్ట్ర సంస్కృతిని స్టాలిన్, ఉదయనిధి అవమానించారని, ప్రజలు కూడా విసుగెత్తిపోయారని, ఈ ఎన్నికలను తాము స్వీప్ చేస్తామని చెప్పారు.

విలేకరులు కావలెను

తెలుగు భాషపై పట్టు, స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన ఉత్సాహవంతులైన యువతీ యువకులకు

జర్నలిస్టుగా పనిచేసేందుకు గొప్ప సదవకాశం

హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

నూతన ఒరవడి, సంచలన కథనాలతో మీ ముందుకు దూసుకొస్తున్న "హైదరాబాద్ ఎస్టేట్ దినపత్రిక" కు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాలు డివిజన్ల స్థాయిల్లో పనిచేయుటకు ఇన్ ఛార్జీలు, విలేకరులు కాలెను

hyderabadestatetelugudaily999@gmail.com

Cell : 9951693876, 9848456534 ఎడిటర్ : బట్టు లక్ష్మీనారాయణ.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

## మున్నూరుకాపు సంఘం యూత్ గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ గా ఎడ్ల విశాల్ పటేల్



హైదరాబాద్, మార్చి 23: తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు సంఘం (పటేల్స్) యూత్ విభాగం గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ గా ఎడ్ల విశాల్ పటేల్ ను నియమిస్తూ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొండా దేవయ్య పటేల్ ఆదేశాలు జారీ చేశారు. ఈమేరకు సోమవారం యూత్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టి. రాజ్ కుమార్ నియామకపు పత్రాన్ని అందజేశారు. గ్రేటర్ పరిధిలో మున్నూరుకాపు సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఎడ్ల విశాల్ పటేల్ తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన సంఘం అధ్యక్షుడు డాక్టర్ కొండా దేవయ్య పటేల్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఆర్.వి.మహేందర్ కుమార్, టి.రాజ్ కుమార్ లకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## సికింద్రాబాద్‌లో అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్ రాకెట్ గుట్టు రట్టు




సికింద్రాబాద్ :సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో ఈగిల్ టీమ్, ఆర్పీఎఫ్ సంయుక్తంగా నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో అంతర్రాష్ట్ర గంజాయి స్మగ్లింగ్ రాకెట్‌ను బట్టబయలు చేశారు. ఒడిశా నుంచి ఢిల్లీకి గంజాయి తరలిస్తున్న ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, వారి వద్ద నుంచి 10.089 కిలోల డ్రై గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. అరెస్టైన నిందితులు దీపక్ సాహూ (26), దీపక్ గౌడ (20) ఒడిశా గంజాం జిల్లాకు చెందినవారు. గజపతి అడవుల్లో నుంచి గంజాయిని కొనుగోలు చేసి ఢిల్లీకి తరలించే ప్రయత్నంలో పోలీసులు పట్టుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు 5 లక్షల రూపాయలు.

## భారతీయుల్లో తీవ్రతరం అవుతున్న కిడ్నీ వ్యాధులు.. కారణాలు ఇవే..



ప్రపంచవ్యాప్తంగా మూత్రపిండాల (కిడ్నీ) వ్యాధులతో బాధపడే వారి సంఖ్య వేగంగా పెరుగుతోంది. మన దేశంలో సుమారు 115 నుంచి 138 మిలియన్ల మంది ఈ సమస్యతో బాధపడుతున్నారని అంచనా. చైనా తర్వాత అత్యధిక కేసులు భారత్‌లోనే నమోదవు తున్నా యి. పిలిచే ఈ వ్యాధిలో మూత్రపిండాలు దెబ్బతినడం వల్ల శరీరంలో ఉన్న వ్యర్థాలు, ద్రవాలను సరిగా ఫిల్టర్ చేయలేవు. అలాగే ఈ వ్యాధికి ప్రారంభ దశలో ఎటువంటి లక్షణాలు కనిపించవు. రక్త పరీక్షలు, మూత్ర పరీక్షల ద్వారానే దీనిని గుర్తించగలం. అయితే ప్రారంభంలో గుర్తించకపోతే చివరకు డయాలిసిస్ లేదా కిడ్నీ మార్పిడి చేయాల్సిన పరిస్థితి నెలకొంటుందని వైద్యులు హెచ్చరిస త్నున్నారు. సాధారణంగా మూత్రపిండాల వ్యాధు లకు ప్రధాన కారణాలు అధిక రక్తపోటు, అధిక రక్త చక్కెర స్థాయిలే. అయితే వైద్య నిపుణులు చెబుతున్న మరో ముఖ్య కారణం సెల్ఫ్ మెడికేషన్ (స్వయంగా మందులు వాడటం). భారతదేశంలో ఆరోగ్యంపై నిర్లక్ష్య ధోరణి ఎక్కువగా ఉందని, చాలామంది తమ ఆరోగ్యంపై సరైన శ్రద్ధ చూపకపోవడం వల్ల స్వయ ంగా మందులు వాడే అలవాటు పెరిగిందని వైద్యులు పేర్కొంటున్నారు.

సెల్ఫ్ మెడికేషన్ అంటే..సెల్ఫ్ మెడికేషన్ అంటే, వైద్యుడి సలహా లేకుండా తాము అనుమానించిన లక్షణాల ఆధారంగా మందులు వాడటం. ఇది కొన్నిసార్లు తాత్కాలిక ఉపశమనాన్ని ఇచ్చినా, దీని వల్ల ఔషధాలకు ప్రతిరోధం, దుష్ప్రభావాలు, మందుల పరస్పర ప్రతిక్రియలు, తీవ్రమైన పరిస్థితుల్లో ప్రాణాపాయం కూడా కలగొచ్చు. భారత్‌లో ఈ అలవాటు 8.3 శాతం నుంచి 92 శాతం వరకు ఉన్నట్లు అంచనా. సెల్ఫ్ మెడికేషన్ పెరగడానికి కొన్ని ముఖ్య కారణాలు కూడా ఉన్నాయి. మొదటిగా, నియంత్రణ నిబంధనలను సరైన విధంగా అమలు చేయకపోవడం, అవినీతి వంటి అంశాలు ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాయి. తప్పుడు ప్రచారాలు, అబద్ధపు శాస్త్రీయ వాదనలు ప్రజలను ఆకర్షిస్తున్నాయి. రెండవది, దేశంలో సమగ్ర ఆరోగ్య బీమా లేకపోవడం వల్ల చాలామంది వైద్యులను సంప్రదించకుండా ఖర్చు తగ్గించుకోవడానికి స్వయంగా మందులు వాడుతున్నారు. మూడవది, ఓవర్-ది-కౌంటర్ మందులు సులభంగా లభించడం వల్ల ఎవరైనా సులభంగా మందులు కొనుగోలు చేసి వాడుతున్నారు. ఈ సందర్భాల్లో ఫార్మసీ వారు లేదా పరిచయస్తులే సలహా ఇస్తుంటారు.

వైద్యుల సలహా లేకుండా వాడొద్దు..ఇక కిడ్నీ ఆరోగ్యంపై ప్రభావం చూపే మందుల్లో ముఖ ్యంగా నొప్పి నివారణ మందులు యాం టీబయాటిక్స్ ఉంటాయి. వంటి మందులు కిడ్నీలకు రక్త ప్రవాహాన్ని తగ్గించి ఆకస్మిక కిడ్నీ గాయానికి దారితీస్తాయి. దీర్ఘకాలంగా వాడితే ఇది క్రానిక్ కిడ్నీ వ్యాధిగా మారే ప్రమాదం ఉంది. అలాగే వంటి యాంటీబయాటిక్స్‌ను సాధారణ జలుబు కోసం ఎక్కువగా వాడటం వల్ల అరుదుగా కిడ్నీలలో ఇన్‌ఫ్లమేషన్ సమ స్యలు తలెత్తవచ్చు. వీటితో పాటు సంప్రదాయ ఔషధాల విషయంలో కూడా జాగ్రత్త అవసరమని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వాటిలో ఉండే తెలియదు.

# ప్రభుత్వ వివక్షకు నిరసనగా... రేపు జర్నలిస్టుల"ఛలో హైదరాబాద్"

హైదరాబాద్, మార్చి 23:జర్నలిస్టుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం అవలంబభిస్తున్న నిర్లక్ష్యవైఖరి, వివక్ష ధోరణికి నిరసనగా ఈనెల 25వ తేదీన రాష్ట్రవ్యాప్త జర్నలిస్టుల"ఛలో హైదరాబాద్-ఐ అండ్ పీఆర్ ఆఫీస్"కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత రెండేళ్లలో జర్నలిస్టులను పూర్తిగా విస్మరించిందని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం పట్ల తీవ్రమైన వివక్ష చూపుతుందని చెప్పడానికి మొన్న అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బడ్జెటే నిదర్శనమని అన్నారు. బడ్జెట్ లో జర్నలిస్టుల సంక్షేమం ఊసే లేకపోవడం, కనీసం జర్నలిస్టుల సంక్షేమం గురించి ఒక్క మాట కూడా చెప్పకపోవడం దారుణమని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇంతవరకు ఇవ్వలేదని,హెల్త్ కార్డులు సైతం ఇవ్వలేకపోయిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల ఊసే లేదని, సుప్రీం కోర్టు తీర్పు



సాకుతో ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా తప్పుకుంటుందని ఆరోపించారు. మీడియా అకాడమీకి గవర్నింగ్ కౌన్సిల్ వేయలేదని, పదవీవిరమణ పొందిన పాత్రికేయులకు అనేక రాష్ట్రాలలో పెన్షన్ ఇస్తుండగా, మన రాష్ట్రంలో ఏ ఒక్కరికీ ఇవ్వడంలేదని అన్నారు. చిన్న, మధ్య తరహా పత్రికలు, పీరియాడికల్స్ ను పూర్తిగా అణిచివేస్తున్నదని, గత రెండేళ్లుగా అడ్వర్టైజ్మెంట్స్ బిల్స్ చెల్లించడం లేదని ధ్వజమెత్తారు. ఆర్ ఎన్ ఐ, పీఆర్ జిఐ రిజిస్ట్రేషన్ తో నడుస్తున్న అనేక చిన్న, మధ్య తరహా పత్రికలను ఎంపానల్మెంట్ చేయడం లేదని, కనీసం ఆ పత్రికలకు అక్రెడిటేషన్ కార్డులు కూడా ఇవ్వకపోవడం దారుణమని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత ఎన్నికల్లో జర్నలిస్టులకిచ్చిన హామీల్లో ఏ ఒక్కటీ అమలు చేయలేదని, జర్నలిస్టుల సంక్షేమానికి ఎటువంటి చర్యలు తీసుకోకుండా వివక్ష చూపుతూ నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తున్నారని మామిడి సోమయ్య ధ్వజమెత్తారు.ఈ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఈనెల 25న తలపెట్టిన "ఛలో హైదరాబాద్-ఐఅండ్ పీఆర్ ఆఫీస్" ఆందోళన కార్యక్రమంలో రాష్టవ్యాపితంగా జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# భగత్ సింగ్ స్ఫూర్తిదాయకాన్ని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలి

**- రామడుగు లక్ష్మణ్ సిపిఐ జిల్లా కార్యదర్శి**

హైదరాబాద్ ఎస్టేట్ మంచిర్యాల :భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 95వ వర్ధంతి సందర్భంగా మంచిర్యాల జిల్లా రామకృష్ణాపూర్ పట్టణంలో ని ఆర్.కె 4 గడ్డ నుండి రాజీవ్ చౌక్ వరకు కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి, ఎండి అక్బర్ అలీ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరయోధుడు యువ విప్లవకారుడు అమరజీవి సర్దార్ భగత్ సింగ్, భారత స్వాతంత్ర్య పోరాటంలో యువ విప్లవకారుడు సర్దార్ భగత్ సింగ్ వీరోచిత పోరాటాలు నిర్వహించారు, భగత్ సింగ్ పేరు వింటేనే బ్రిటిష్ పాలకూల గుండెల్లో దడ పుట్టించేది, ఆంగ్లేయుల ప్రభుత్వానికి సింహ స్వప్నంగా చారిత్రాత్మకమైన పోరాటాలను ఉద్యమాలను సాధించారు, బ్రిటిష్ ప్రభుత్వం లాహోర్ కుట్ర కేసు విధించి జైల్లో నిర్బంధించారు, 1931 మార్చి 23న నాడు 23 సంవత్సరములు కూడా నిండని కామ్రేడ్ భగత్ సింగ్ ను ఆయన సలహాదారులు రాజ్ గురు, సుఖదేవ్ లను బ్రిటిష్ ప్రభుత్వం ఉరిశిక్ష విధించింది, ఉరిశిక్ష విధించే ముందు జైలు అధికారులు మీ ఆఖరి కోరిక ఏమి అని భగత్ సింగ్ ను ప్రశ్నించారు, ఆయన మరో మాట మాట్లాడకుండా రష్యా కమ్యూనిస్టు విప్లవ నాయకులు లెనిన్ వ్రాసిన వాట్ ఈజ్ ది డన్ ఏమి చేయాలని పుస్తకాన్ని చదవాలని ఉంది అని జైలు అధికారులను కోరాడు, జైలు అధికారులు అతి కష్టం మీద నేషనల్ లైబ్రరీ (ముంబాయి) నుండి ఆ పుస్తకాన్ని భగత్ సింగ్ కు ఇచ్చారు, రెండు రోజులలో ఆ పుస్తకాన్ని చదివిన తరువాత ఆయన వద్దకు వచ్చి నీకు ఇచ్చిన సమయం అయిపోయినది నీ కోరిక ఏమిటని మళ్లీ ప్రశ్నించారు, అందుకు స్పందించిన భగత్ సింగ్ వతన్ కేలియే సర్ పరిస్థితికి తమన్న ఆబ్ అమార దిల్ మే హై దేశం కోసం నా శిరస్సును ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని




అన్నారు, అప్పుడు భగత్ సింగ్ రాజ్ గురు, సుఖ్ దేవ్ వారిని జైల్లో ఉరి తీయడానికి తీసుకు వెళ్తుండగా ఇంకిలాబ్ జిందాబాద్ బ్రిటిష్ సామ్రాజ్య వాదులారా మా దేశాన్ని విడిచిపోండి అంటూ నలు దిక్కులు దద్దరిల్లేలాగా నినాదాలిస్తూ ఉరికాంబము ఎక్కారు, ఈ విప్లవ వీరుల మరణం దేశ యువతరానికి ఎంతో స్ఫూర్తిదాయకారమైనది భారత ప్రజల హృదయాలలో నేటికీ భగత్ సింగ్ నిలిచిపోయి ఉన్నారు, మరి ఎవరికి సాటి లేనని భగత్ సింగ్ వర్ధంతి సభ దేశవ్యాప్తంగా జరుగుతున్నది పంజాబ్ రాష్ట్రంలోని ఖత్కర్ కలాన్ గ్రామంలో 1907లో జన్మించాడు, లాహోర్ జైల్లో 1931 మార్చి 23న ఉరిశిక్ష విధించింది ఉరిశిక్ష విధించిన వారిలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్, లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఇప్పకాయల లింగయ్య, సిపిఐ జిల్లా సమితి సభ్యులు, మిట్టపల్లి పౌలు, వనం సత్యనారాయణ, నక్క వెంకటస్వామి, ఎగుడ మొండి, కాదండి సాంబయ్య, మామిడి గోపి, పార్టీ ప్రజాసంఘాల నాయకులు, గుమాస మల్లేష్, అన్నం శ్రీనివాస్, మోతుకుల రాజు, మేరుగు రాజేశం, గాండ్ల సంపత్, హరిరామ కృష్ణ, బోయపోతుల కొమురయ్య, మారపెల్లి రవి, మాదాస్ శంకర్, మండల్ శ్రీనివాస్, పోతర్ల రాములు, గుమ్మల శ్రీనివాస్, తొకల రాజన్న, దెవానంద్, చిర్ల ముకుందు, రామడుగు వంశీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## భారత స్వాతంత్ర్య సమర యోధుడు, ప్రఖ్యాత ఉద్యమకారుడు

# సర్దార్ భగత్ సింగ్ ప్రజలను



చిలకలూరిపేట: భారత స్వాతంత్ర్య సమర యోధుడు, ప్రఖ్యాత ఉద్యమకారుడు సర్దార్ భగత్ సింగ్ ప్రజలను, యువతను చైతన్య పరిచిన విప్లవ వీరుని 95వ వర్ధంతికి ఏపీ గిరిజన సమాఖ్య, యువజన సమాఖ్యల ఆధ్వర్యంలో సుగాలి కాలనిలో చిత్రప టానికి నాయకులు ఘనంగా పూల మాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్యోద్యమంలో పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవకారులలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ వారి ప్రాణాలను సైతం లెక్కచేయకుండా స్వాతంత్ర్య కోసం పోరాటం చేశారని అన్నారు. దానిలో భాగంగా షహీద్ భగత్ సింగ్ పిలవబ డుతున్నారని వారు కొనియాడారు. భారత్ బ్రిటీషు పాలనను వ్యతిరేకిస్తూ విప్లవాత్మక ఉద్యమాలను చేపట్టిన కుటుంబంలో అతను భగత్ సింగ్ జన్మించారు. యుక్త వయస్సులోనే ఐరోపా విప్లవ ఉద్యమాలను గురించి చదివిన సింగ్ అరాచకవాదం, సామ్యవాదము వైపుఆకర్షితులయ్యారు. అనేక విప్లవాత్మక సంస్థల్లో అతను చేరారు. హిందూస్తాన్ గణ తంత్ర సంఘంలో ఒక్కో మెట్టు ఎక్కుతూ అనతికాలంలోనే అందులోని నాయకుల్లో ఒకరుగా ఎదిగిన అతను, ఆ తర్వాత దానిని హిందూస్తాన్ సామ్యవాద గణతంత్ర సంఘంగా మార్చారు. భారత, బ్రిటన్ రాజకీయ ఖైదీలకు సమాన హక్కులు కల్పిం చాలని డిమాండ్ చేస్తూ జైలులో 64రోజుల నిరా హారదీక్షను చేపట్టడం ద్వారా సింగ్ విపరీతమైన మద్దతునుకూడగట్టుకున్నారని నాయకులు ఈ సందర్భంగా గుర్తు చేశారు.ప్రముఖ స్వాతంత్ర్య యోధుడు లాలా లజపతిరాయ్ హత్య నేపథ్యం లో ఒక పోలీసు అధికారిని కాల్చినందుకు అతని ఉరితీశారు. భారత స్వాతంత్ర్య సిద్ధికై పోరాడేలా భారత యువతను వారి మరణంతో ప్రేరేపిం చిందన్నారు. భారత్ సామ్య వాద వ్యాప్తి మరింత పుంజు కుం దన్నారు. ఈ తరం యువత భగత్ సింగ్ స్ఫూర్తితో ముందుకు వెళ్లవలసిన అవసరం ఆవ శ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమా ఖ్య సహాయ కార్యదర్శి రాష్ట్ర బి.శ్రీను నాయక్, పట్టణ యువజన సమాఖ్య కన్వీనర్ బి.రా ంబాబు నాయక్, ఆర్ శివుడు నాయక్ ఆర్. భవాని నాయక్, జే. సోమయ్య,కె.రాము, ఆర్. శ్రీను నాయక్, ఆర్ మోహన్ నాయక్

RNI No Tel / 2012 /4241 ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
# హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

## తెలంగాణ నుంచి తిరుపతి వెళ్లే వారికి గుడ్ న్యూస్.. అందుబాటులోకి కొత్త ఎన్ హెచ్ 565




**హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాల మధ్య కేంద్ర ప్రభుత్వ సహకారంతో పలు నూతన నేషనల్ హైవేలు అందుబాటులోకి వస్తున్నాయి. ప్రస్తుతం నేషనల్ హైవే 565 అందుబాటులోకి వచ్చింది తెలంగాణ రాష్ట్రంలోని నకిరేకల్ వద్ద మొదలై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతి సమీపంలో గల ఏర్పేడు వద్ద ఈ రహదారి ముగుస్తుంది. ఈ హైవే హైదరాబాద్ విజయవాడ నేషనల్ హైవే 65 మదనపల్లి నుంచి నాయుడుపేట వెళ్లే ఎన్ హెచ్ 71తో కలుపుతుంది.తెలంగాణా నుండి తిరుపతికి కొత్త మార్గంతెలంగాణ రాష్ట్రం నుంచి తిరుపతి వెళ్లాలనుకునే వారికి మంచి ప్రత్యామ్నాయ జాతీయ రహదారి దొరికినట్లు అయింది. ఈ కొత్త మార్గం తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్, ఖమ్మం, నల్గొండ ప్రాంతాల నుంచి తిరుపతి వెళ్లే వారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. నల్గొండ, మాచర్ల, ఎర్రగొండపాలెం, మార్కాపురం, పొదిలి, కనిగిరి, పామూరు, దుత్తలూరు, రాపూరు, వెంకటగిరి, ఏర్పేడు ప్రాంతాల మీదుగా ఈ రహదారి సాగుతుంది.గతంలో మార్కాపురం జిల్లాలోని ఎర్రగొండపాలెం నుండి హైదరాబాదుకు రాత్రిపూట అటవీ ప్రాంతం మీదుగా వెళ్లాలంటే జనాలు ఇబ్బంది పడేవారు. ముఖ్యంగా పుల్లలచెరువు నుండి వెల్దుర్తి మీదుగా దారుణంగా రోడ్డు ఉండేది. ట్రాఫిక్ సమస్యలతో ప్రజలు ఇబ్బంది పడేవారు. ఈ ఎన్ హెచ్ 565 నిర్మాణం చేయడంతో ప్రస్తుతం ఆ కష్టాలు తొలగిపోయాయి. ప్రయాణికులకు ప్రయాణం చాలా సులభతరంగా మారింది.రహదారి విస్తరణకు అటవీ అనుమతుల జాప్యంతో అడ్డంకిచీఎ565 లోని 20 కిలోమీటర్ల రహదారి విస్తరణకు అటవీ అనుమతుల జాప్యం వంటి అడ్డంకులు ఎదురయ్యాయి. అయితే 2024లో ఈ పనులకు లైన్ క్లియర్ కావడంతో, వేగవంతం చేసి నిర్దేశిత సమయం కంటే ముందుగానే పూర్తి చేశారు. అటవీ ప్రాంతంలో సాగే ఈ మార్గం ప్రయాణికులకు సరికొత్త అనుభూతిని ఇస్తుంది.గతంలో పుల్లలచెరువు నుండి వెల్దుర్తి మండలం వరకు ప్రయాణం చేయాలంటే 50 నిమిషాల సమయం పట్టేది. ఇప్పుడు 20 నిమిషాల్లోనే ప్రయాణం సాగుతుంది. దీంతో సమయం బాగా ఆదా అవుతుంది. 20 కిలోమీటర్ల ఈ రహదారి నిర్మాణం కోసం 393 కోట్ల రూపాయలను ఖర్చు చేశారు. అటవీ మరియు ఘాట్ ప్రాంతాలను కలుపుతూ 16 వంతెనలు, ఎనిమిది అండర్ పాస్ లు ఈ మార్గంలో ఏర్పాటయ్యాయి.మొత్తం 420 కిలోమీటర్ల పొడవైన ఈ హైవేలో అధిక భాగం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే ఉంది. తెలంగాణ రాష్ట్రంలోని నకిరేకల్, నల్గొండ, దేవరకొండ, కనగల్ ప్రాంతాల మీదుగా ప్రవేశిస్తుంది.

## అర్థరాత్రి వరకైనా పనిచేస్తాం.. కోర్టుకు ఆర్థిక కార్యదర్శి రావలిసిందే : హైకోర్టు ఆదేశాలు




**హైదరాబాద్ :** రిటైర్డ్ ఉద్యోగులకు వెంటనే బెనిఫిట్స్ చెల్లించాలని కోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ, ఏడాదిగా బెనిఫిట్స్ ఇవ్వకపోవడంతో ఆర్థిక కార్యదర్శిపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈరోజు అర్ధరాత్రి వరకైనా కోర్టులోనే ఉంటాము . ఆర్థిక కార్యదర్శి వ్యక్తిగతంగా కోర్టులో హాజరు కావాలి ్సందేనంటూ ఆదేశాలు జారీ చేసింది.


కోర్టు ఆదేశాలను దిక్కరించిన ఆర్థిక కార్యద ర్శిపై కోర్టు ధిక్కరణ చర్యలు తీసుకోవాలని బాధితులు కోర్టులో పిటిషన్ దాఖలు చేయగా సోమవారం వారి పిటిషన్‌కు విచారణకు వచ్చింది. ఈ పిటిషన్ విచారిస్తూ సోమవారం కోర్టులో వ్యక్తిగతంగా హాజరు కావాలని ఆర్థిక కార్యదర్శికి ఆదేశించినప్పటికీ, కోర్టుకు రాక పోవడంతో న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేశారు.అసెంబ్లీ సమావేశాల కారణంగా కోర్టుకు హాజరు కాలేకపోయారని ప్రభుత్వం తరపు న్యాయవాది సమాధానమిచ్చారు. అసెంబ్లీ సమావేశాలు ఉన్నాయని ముందే చెప్తే మినహాయింపు ఇచ్చేవాళ్ళం. కానీ ఈరోజు ఎంత రాత్రయినా చేశారు.

## రిటైర్డ్ ఉద్యోగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిన్నచూపు : అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఆరోపణ



**హైదరాబాద్ :** రిటైర్డ్ ఉద్యోగులు, ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలపై అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు గళమెత్తారు. వారి పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేలు కేపీ వివేకానందా కల ్వకుంట సంజయ్ సోమవారం అసెంబ్లీ సమావేశాల్లో మాట్లాడారు.రిటైర్డ్ ఉద్యోగులకు ఇవ్వాల్సిన బెనిఫిట్స్ నెలకు రూ. 700 కోట్ల బకాయిలను చెల్లిస్తామని చెప్పి , ఇంతవరకు చెల్లించలేదని ఆరోపించారు. ఎంతోమంది ఉద్యోగులు వారి మనోవేదనను చెప్పుకోలేక, ఆరోగ్య సమస్యలతో చనిపోతున్నారని విచారం వ్యక్తం చేశారు.రిటైర్డు ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు పీఆర్సీ ఎప్పుడు అమలు చేస్తారురని, సంజయ్ ప్రశ్నించారు.

## "నాకు అమ్మా నాన్న లేరు సార్ మీరే నాకు అమ్మా నాన్న.. పాస్ చేయండి సార్"




**హైదరాబాద్ :** "నాకు అమ్మా నాన్న లేరు సార్ మీరే నాకు అమ్మా నాన్న.. నన్ను పాస్ చేయండి సార్.. నేను చదువుకున్నవి పరీక్షలో రాలేదు.. దేవుడు ఉన్నాడని నమ్ముతున్నా.. మీరే నా దేవుడు సార్" ఇవి ఓ ఇంటర్ విద్యార్థి ఆన్సర్ షీట్ లో రాసిన మాటలు.. తెలంగాణలో ఇటీవల ఇంటర్ పరీక్షలు పూర్తయిన క్రమంలో ఇంటర్ పరీక్షల్లో ఒక విద్యార్థి మూల్యాంకుడిని వేడుకుంటూ రాసిన లేఖ ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.

పిల్లల చదువుకోసం తల్లిదండ్రులు రూ. లక్షలు ఖర్చు చేస్తున్నారు. పెద్ద పెద్ద కాలేజీల్లో చేర్పించి మంచి విద్యను అందించేందుకు శ్రమిస్తున్నారు. కానీ కొందరు విద్యార్థులు మాత్రం సోషల్ మీడియా, రీల్స్ పిచ్చిలో పడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. తీరా పరీక్షల సమయంలో ఇలాంటి లేఖలను రాస్తూ పేపర్ దిద్దే వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇక్కడ ఓ ఇంటర్ విద్యార్థి ఆన్సర్ షీట్ ప్రస్తుతం నెట్టింట వైరల్ గా మారింది.

ఇప్పటి వరకూ కొందరు విద్యార్థులు.. తమను పాస్ చేయమని బతిమాలుకోవడం, జవాబు పత్రాల్లో డబ్బులు పెట్టడం చూశాం. కానీ తెలంగాణలో ఓ ఇంటర్ విద్యార్థి.. తనను పాస్ చేయాలని ఆన్సర్ షీట్ లో ఏకంగా బొమ్మలు గీసి వేడుకున్నాడు. అయితే ఈ ఆన్సర్ షీట్ ను పేపర్ దిద్దే ఓ ఎగ్జామినర్ ఫోటో తీసి సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో అది కాస్తా నెట్టింట వైరల్ అయింది.ఈ ఆన్సర్ షీట్ లో ఆ విద్యార్థి.. 'సార్.. మీ కాళ్లు మొక్కుతాను.. నన్ను పాస్ చేయండి' అని వేడుకున్నట్లుగా బొమ్మ గీశాడు. అంతటితో ఆగకుండా.. ఓ గురువు కాళ్లపై శిష్యుడు పడి నమస్కరిస్తున్నట్టుగా బొమ్మ గీశాడు. ఆ గురువు కింద 'సార్' అని, శిష్యుడి కింద 'నేను' అని రాసి ఆ విద్యార్థి తన టాలెంట్ ను చూపించాడు. అయితే ఈ లేఖపై నెటిజన్లు పలు విధాలుగా కామెంట్స్ చేస్తున్నారు.

## హైదరాబాద్ మెట్రో విస్తరణపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన



**హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ మెట్రో పైన శాసనమండలిలో కీలక ప్రకటన చేశారు. మార్చి నెల 15వేల కోట్ల రూపాయలతో హైదరాబాద్ మెట్రో రైల్ వ్యవస్థను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని ఆయన వెల్లడించారు. ఎల్ అండ్ టి మెట్రో వ్యాపారం నుండి వైదొలుగుతున్నట్లు 76 కిలోమీటర్ల మేర మెట్రో విస్తరణ చేపట్టి, శంషాబాద్ విమానాశ్రయానికి అనుసంధానం చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.హైదరాబాద్‌లోని ట్రాఫిక్ కష్టాలను శాశ్వతంగా దూరం చేసేలా మెట్రోశాసనమండలిలో హైదరాబాద్ నగరాభివృద్ధిపై జరిగిన చర్చ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రసంగం చేశారు. హైదరాబాద్‌లోని ట్రాఫిక్ కష్టాలను శాశ్వతంగా దూరం చేసేందుకు మెట్రో రైలును మరో 76 కిలోమీటర్లు విస్తరించనున్నట్లు సీఎం వెల్లడించారు. ఎల్ అండ్ టీ సంస్థ ముందుకు రాకపోవడంతో, ప్రభుత్వమే 15 వేల కోట్లతో మెట్రోను స్వాధీనం చేసుకుందని తెలిపారు.అలాగే, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ వంటి రద్దీ ప్రాంతాల్లో సిగ్నల్ ఫ్రీ ప్రయాణం కోసం ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాన్ని వేగవంతం చేస్తామన్నారు. గత పదేళ్ల నిర్లక్ష్యంతో హైదరాబాద్ మెట్రో దేశంలో 12వ స్థానానికి పడిపోయిందని సీఎం రేవంత్ రెడ్డి విచారం వ్యక్తం చేశారు. దివంగత జయపాల్ రెడ్డి కృషితోనే మెట్రో రైలు ప్రాజెక్టు వచ్చిందని ఆయన గుర్తు చేశారు. మాది గుడ్ గవర్నెన్స్ కాదు స్మార్ట్ గవర్నెన్స్ అని పేర్కొన్నారు.33 వేల ఎకరాల్లో ప్రతిష్టాత్మకమైన ఫ్యూచర్ సిటీ

సీఎం రేవంత్ రెడ్డి అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేయొద్దు అంటూ హితవు పలికారు. అభివృద్ధిని కేవలం హైదరాబాద్ నగరానికే పరిమితం చేయలేదన్నారు. 33 వేల ఎకరాల్లో ప్రతిష్టాత్మకమైన ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధమయ్యాయని, కాలుష్యకారక పరిశ్రమలను ఓఆర్ఆర్ అవతలకు తరలిస్తామని పేర్కొన్నారు.మూసీ సుందరీకరణతో పాటు డ్రైనేజీ వ్యవస్థను మారుస్తామని భరోసా రాష్ట్రాన్ని క్యూర్, ప్యూర్, రేర్ అనే మూడు జోన్లుగా విభజించి అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రాజకీయాలు ఎన్నికలప్పుడే అభివృద్ధి విషయంలో పిలుపునిచ్చారు.

## బీజేపీ రాష్ట్ర నాయకత్వంపై ఈటెల రాజేందర్ ఫైర్



**హైదరాబాద్ :** బీజేపీ రాష్ట్ర నాయకత్వంపై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో అభ్య ర్థుల ఎంపికనున రాష్ట్ర నాయకత్వం నిర్ణం ఝంచడం మానేయాలని సూచించారు. తమ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అభ్య ర్థులను తామే బరిలోకి దించుతామని స్పష్టం చేశారు.రఘున ందన్‌రావు, కొండా విశ్వేశ్వర్ రెడ్డి నేను ఇప్పటికే సర్వేలు చేశాం.. మా అభ్య ర్థులను మేమే నిర్ణయిస్తామని ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. ఇటీవల డివిజన్ అధ్య క్షుల ఎంపిక కోసం వేసిన అబ్జర్వర్ల జాబితా విషయంలో తనకు ఇప్పటికీ సమాచారం ఇవ్వలేదని తెలిపారు. పార్టీ నిర్ణయాల్లో నాకు కనీసం సమా చారం అందడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.సీ నియర్ నేతగా తనకు ఒక గుర్తింపు ఉందని.. బీజేపీ దాన్ని కాపాడుకోవాలని ఈటల రాజేందర్ సూచించారు.

సోషల్ మీడియాలో నాపై వస్తున్న నెగెటివ్ కామెంట్స్ వెనకాల బీజేపీ పార్టీ నేతలే ఉన్నారని తెలిపారు. సొంత పార్టీ నేతలే నాపై నెగెటివ్ క్యాంపెయిన్ చేయించడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావుల ముందే ఈటల రాజేందర్ ఇలా ఆగ్రహం వ్యక్తం చేయడం ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో సంచలనంగా మారింది.

## అనర్హత పిటిషన్.. దానం నాగేందర్, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు హైకోర్టు నోటీసులు



**ఖైరతాబాద్ :** ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు మార్‌కు తెలంగాణ హైకోర్టు నోటీసులు ఇచ్చి ంది. బీజేపీ శాసన సభా పక్ష నేత ఏలేటి మహే శ్వర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. దానం నాగేందర్ పార్టీ మారిన వ్యవహారంలో స్పీకర్ తీర్పును కొట్టివేయాలని ఏలేటి పిటిషన్ దాఖలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన దానం నాగే ందర్.. కాంగ్రెస్ నుంచి ఎంపీగా పోటీ చేశారని న్యాయస్థానం దృష్టికి ఏలేటి మహేశ్వర్ రెడ్డి తీసుకొచ్చారు.

## దానం నాగేందర్‌కు బిగ్ షాక్.. అనర్హత వేటుపై అనూహ్య ట్విస్ట్




**హైదరాబాద్ :** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ లో చేరారని.. వారి పైన అనర్హత వేటు వేయాలనే పిటీషన్ల పైన తాజాగా స్పీకర్ నిర్ణయం తీసుకున్నారు. వారు పార్టీ మారినట్లు ఆధారాలు లేవని తేల్చి చెప్పారు. విచారణ తరువాత దానం, కడియం విషయంలోనూ స్పీకర్ ఇదే తీర్పు ఇచ్చారు. కాగా.. దానం నాగేందర్ పైన స్పీకర్ నిర్ణయం వెలువడిన తరువాత కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ వ్యవహారంలో హైకోర్టు ఇప్పుడు నోటీసులు జారీ చేసింది.దానం నాగేందర్‌కు తెలంగాణ హైకోర్టు నోటీసులు సంచలనంగా మారతోంది. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి గెలిచిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరారని.. వారి పైన అనర్హత వేటు వేయాలని గులాబీ పార్టీ నేతలు ఫిర్యాదు చేసారు. స్పీకర్ నిర్ణయం తీసుకోక పోవటంతో... బీఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆదేశించింది. సుప్రీంకోర్టు సూచనలతో విచా రణ వేగవంతం చేసిన స్పీకర్ ప్రసాద్ కుమార్ పది మంది ఎమ్మెల్యేల అనర్హత పిటీషన్లను డిస్మిస్ చేసారు. వారు పార్టీ మారినట్లు ఎక్కడా ఆధారాలు లేవని తేల్చి చెప్పారు. దీంతో, ఇప్పుడు పార్టీ మారిన వ్యవహారంపై స్పీకర్ తీర్పును కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో బీజేపీఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి వేసిన పిటిషన్ ను ఇవాళ హైకోర్టు విచారణ చేపట్టి ంది. ఈ వ్యవ హారంపై వివరణ కోరుతూ శాస నసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , ఎమ్మెల్యే దానం నాగేం దర్‌కు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఫిరాయింపులపై కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది.

స్పీకర్ విచారణ సమయంలో దానం నాగే ందర్ తీర్పు కు ముందే రాజీనామా చేస్తారని పెద్ద ఎత్తున ప్రచారం సాగింది. జూబ్లీహిల్స్ తరహాలోనే ఖైరతాబాద్ కు ఉప ఎన్నిక వస్తుందని అంచనా వేసారు. దీనికి అను గుణంగా కాంగ్రెస్ లోనూ చర్చలు జరిగాయి. అయితే, అనూహ్యంగా స్పీకర్ తీసుకున్న నిర్ణ యంతో గతంలో పిటీషన్లు దాఖలు చేసిన నేతలు ఇప్పుడు న్యాయ స్థానాలను ఆశ్రయి స్తున్నారు. తాజాగా హైకోర్టులో దాఖలు చేసిన పిటీషన్ లో మహేశ్వర్ రెడ్డి మరోసారి దానం పైన కీలక అంశాలను ప్రస్తావించారు. బీఆర్ఎస్ గుర్తుపై గెలిచిన దానం నాగేందర్, కాంగ్రెస్ నుంచి ఎంపీగా పోటీ చేయడం రాజ్యాంగ విరుద్ధమని, వెంటనే ఆయనను అనర్హుడిగా ప్రకటించాలని పిటిషనర్ తరఫు న్యాయవాది కోర్టును కోరారు. స్పీకర్ తరఫున అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి స్పందిస్తూ.. ఎమ్మెల్యేల ఫిరాయింపుల విషయంలో గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీసుకువచ్చారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

# ఏపీలో ఉద్యోగుల మెడికల్ రీయింబర్స్ మెంట్ పై కీలక అప్డేట్ ఇకపై ఇలా..

**అమరావతి :** ఏపీలో ఉద్యోగులకు మెడికల్ బిల్లుల రీయి ంబర్స్ మెంట్ విషయంలో ప్రభుత్వంకీలక మార్పు చేసింది. రాష్ట్రంలో ఉద్యోగులకు అం దిస్తున్న క్యాష్ లెస్ వైద్య సదుపాయం అందని సందర్భాల్లో ముందుగా ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు సొంత డబ్బులు ఖర్చు పెట్టుకుని, ఆ తర్వాత ప్రభుత్వానికి మెడికల్ బిల్లులు రీయింబర్స్ మెంట్ కోసం పెట్టు కుంటారు. వీటి చెల్లింపు విషయంలో ప్రభుత్వం ఇప్పుడు కీలక మార్పు చేసింది. ఉద్యోగుల వైద్య బిల్లుల మెడికల్ రీ-ఎంబర్స్ మెంట్ విధానంలో కూటమి ప్రభుత్వం నూ తన సంస్కరణలు తెస్తోంది. ముఖ్యంగా ఉద్యోగులకు ప్రయోజనకరంగా ఉండేందుకు, వారికి వ్యయప్రయాసలు లేకుండా చేసేందుకు వీలుగా పేపర్ లెస్ విధానంలో ఆన్‌లైన్ ద్వారా మాత్రమే బిల్లుల స్వీకరణ, పరిశీలన, బిల్లుల మంజూరు,



చెల్లింపులు జరిగేలా వైద్య ఆరోగ్య శాఖ చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు నూతన సాఫ్ట్‌వేర్ ఏపీ సెంటర్ ఫర్ ఫైనాన్షి యల్ సిస్టమ్స్ అండ్ సర్వీసెస్ (ఏపీసీఎఫ్ఎస్ఎస్) ద్వారా తయారు చేయిస్తోంది.

ప్రభుత్వం కసరత్తుకొత్త సంస్కరణలను త్వరగా అమల్లోకి తెచ్చేందుకు వైద్య ఆరోగ్య శాఖ కృషి చేస్తోంది. హాస్పటల్ రిజిస్ట్రేషన్, ఇతర చర్యలను ఏప్రిల్ 30 నాటికి పూర్తి చేయాలని ప్రాథమికంగా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు 5,55,988 మంది, పెన్షనర్లు 2,32,764 మంది ఉనా న్రు. వీరిపై ఆధారపడిన కుటుంబ సభ్యులతో కలిపి మొత్తం 24,33,306 మంది 'ఉదో ్యగుల ఆరోగ్య బీమా' (ఈహెచ్ఎస్) పరిధిలో ఉన్నారు. డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ అనుబంధ ఆసుపత్రుల్లో నగదురహిత విధానంలో చికిత్స పొందిన వారు కాకుండా. మెడికల్ రీ-ఎంబర్స్ మెంట్ విధానం (సొంత ఖర్చు) లో చికిత్స పొందిన వారి బిల్లులు ట్రస్ట్ కార్యాలయానికి అందుతున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ.232 కోట్ల విలువైన బిల్లులను మంజూరు చేశారు. ఈహెచ్ఎస్ ద్వారా నగదు రహిత విధానంలో ఎన్టీఆర్ వైద్యా సేవల ట్రస్ట్ అనుబంధ ఆసుపత్రుల్లో చికిత్స పొందేందుకు వీలుంది. ఇవి కాకుండా డైరెక్టరేట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డీఎంఈ) అదనంగా గుర్తించిన పంపుతున్నారు.

# సికింద్రాబాద్ విశాఖ ఎక్స్ ప్రెస్ ఇక విజయవాడ వెళ్లదు డైవర్షన్ రూట్



విజయవాడ రైలు ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే అధికారులు కీలక సూచనలు చేశారు. విజయవాడ స్టేషన్ యార్డులో ప్లాట్‌ఫాం నంబర్ 4 ఆప్రాన్ పనులను చేపట్టనున్నారు. దీనివల్ల కొన్ని రైళ్లను దారి మళ్లించనున్నారు. మరికొన్నింటిని పాక్షికంగా రద్దు చేశారు. అలాగే సికింద్రాబాద్- విశాఖపట్నం ఎక్స్ ప్రెస్ ను కూడా మళ్లించారు. నాలుగో నంబర్ అప్రాన్ పనులు పూర్తయ్యేంత వరకు ఈ ఎక్స్ ప్రెస్.. విజయవాడకు వెళ్లదు. ఈ తాజా మార్పులన్నీ కూడా ఏప్రిల్ 17వ తేదీ నుండి అమలులోకి రానున్నాయి. 45 రోజుల పాటు అంటే మే 31వ తేదీ వరకు కొనసాగుతాయి. ఆ తర్వాత ఇప్పుడు పాక్షిక రద్దు, తాత్కాలిక మళ్లింపులకు గురైన రైళ్లను పునరుద్ధరిస్తారు. యధాతథంగా విజయవాడ స్టేషన్ మీదుగా రాకపోకలు సాగిస్తాయి.

ఏప్రిల్ 17 నుండి మే 31 తేదీల్లో బయలుదేరే నంబర్ 12740 సికింద్రాబాద్ - విశాఖ పట్నం, నంబర్ 12739 విశాఖపట్నం - సికింద్రాబాద్ దారి మళ్లిస్తారు. సికింద్రాబాద్ బయలుదేరే నంబర్ 12740 ఎక్స్ ప్రెస్ రాయనపాడు - విజయవాడ బల్బ్ క్యాబిన్ - నార్త్ క్యాబిన్ - గుణదల మార్గంలో రైలు విశాఖపట్నానికి వెళ్తుంది. విశాఖపట్నం నుండి బయలుదేరే నంబర్ 12739 ఎక్స్ ప్రెస్ గుణదల - విజయవాడ నార్త్ క్యాబిన్ - బల్బ్ క్యాబిన్ - రాయనపాడు మీదుగా సికింద్రాబాద్ కు వెళ్తుంది. ప్లాట్‌ఫామ్ ఆప్రాన్ పనుల కారణంగా మరి కొన్ని రైళ్లను పాక్షికంగా రద్దు చేస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. నంబర్ 67276 నర్సాపూర్ - విజయవాడ రైలు రామవరప్పాడు వరకే నడుస్తుంది. ఈ రైలు విజయవాడకు రాదు. నంబర్ 67256 మచిలీపట్నం - విజయవాడ రైలు కూడా రామవరప్పాడు వరకే నడుస్తుంది. నంబర్ 67269 విజయవాడ - మచిలీపట్నం,67270 మచి విజయవాడ వరకే అందుబాటులో ఉంటాయి.

# ఎట్టకేలకు ఇంటికొచ్చిన కారు
## పోలీసులపై అంబటి పంచ్ లు..

**అమరావతి :** తిరుపతి లడ్డూ నెయ్యి కల్తీ వ్యవహారంపై సిట్ నివేదిక తర్వాత జంతుకొవ్వు కలవలేదని తేలడంతో జగన్, వైసీపీ నేతలపై టీడీపీ ఫ్లెక్సీలు పెట్టించింది. వీటిని తొలగించేందుకు వెళ్తున్న మాజీ మంత్రి అంబటి రాంబాబు టీడీపీ శ్రేణులు అడ్డుకోవడంతో ఆయన వారితో పాటు చంద్రబాబుపైనా అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీంతో అంబటి ఇంటికి వెళ్లి మరీ ఆయన కారుతో పాటు ఇంటినీ టీడీపీ కార్యకర్తలు ధ్వంసం చేశారు. అనంతరం పోలీసులు కూల్ గా వచ్చి అంబటిని అరెస్టు చేసి జైలుకు పంపారు. అయితే ఈ దాడిలో టీడీపీ కార్యకర్తలు ధ్వంసం చేసిన కారును అప్పట్లో సీజ్ చేసిన పోలీసులు.. దాన్ని ఇప్పటివరకూ వారి వద్దే ఉంచుకున్నారు. దీంతో అంబటి కోర్టును ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో దాడిలో ధ్వంసమైన అంబటి కారును ఎట్టకేలకు ఆయనకు పోలీసులు అప్పగించారు. అయితే దాడిలో ధ్వంసమైన కారును పోలీసులు ఎందుకు ఇన్ని




రోజులు తమ వద్ద ఉంచుకున్నారనే దానిపై వివరణ మాత్రం ఇవ్వలేదు. దీనిపై అంబటి రాంబాబు ఘాటుగా స్పందించారు. 50 రోజులు అట్టిపెట్టుకుని,కోర్టు ఆదేశంతో నిన్ననే విడుదల చేశారు.కానీ పగలకొట్టిన వారిని మాత్రం ఒక్క రోజు కూడా స్టేషన్ లో పెట్టలేదు.తెలుగుదేశం వారు పగలకొట్టిన నా కారును, పోలీసులు సీజ్ చేసి 50 రోజులు అట్టిపెట్టుకుని,కోర్టు ఆదేశంతో నిన్ననే విడుదల చేశారని అంబటి రాంబాబు ట్వీట్ చేశారు.

# ఐదేళ్ల తర్వాత అదరహో..
## లాభాల బాటలో మిరప రైతులు

**అమరావతి :** గత ఐదేళ్లుగా కన్నీళ్లే మిగిల్చిన మిరప సాగు, ఈ ఏడాది రైతు మోములో చిరునవ్వులు పూయిస్తోంది. అప్పుల ఊబిలో కూరుకుపోయి, సాగు భారమై 'కాడి' వదిలేద్దామనుకున్న తరు ణంలో.. మార్కెట్ ఒక్కసారిగా పుంజు కుంది. జనవరి నుంచి మొదలైన ధరల జోరు, ప్రస్తు తం రైతుల ఇంట సిరుల పండుగను తెస్తోంది. క్వింటాలుకు సగటున రూ. 20 వేల వరకు ధర పలుకుతుండటంతో, ఇన్నాళ్లూ నష్టాల సెగతో కుంగిపోయిన అన్నదాతకు ఈ ఏడాది నిజమైన ఊరట లభిస్తోంది.గతంలో రైతులు తమ పంటను అమ్ముకోవడానికి మార్కెట్లకు పరుగులు తీసేవారు. కానీ ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యింది. అంతర్జాతీయంగా మిరపకు విపరీతమైన డిమాండ్ ఏర్పడటంతో, వ్యాపారులే నేరుగా గ్రామాల బాట పడుతున్నారు. జనవరితో పోలిస్తే క్వింటాలుకు రూ. 5 వేలకు పైగా ధర పెరగడం విశేషం.ఏపీతో పాటు తెలంగాణ, కర్ణాటక, మధ్యప్రదేశ్ వంటి రా( ష్ట్రాల్లో సాగు తగ్గడం కూడా ధరల పెరుగుదలకు ప్రధాన కారణమైంది. ఆసియాలోనే అతిపెద్దదైన గుంటూరు యార్డుకు వస్తున్న సరుకు వచ్చినట్టుగానే అమ్ముడ వుతుం డటం మార్కెట్ సందడిని తెలి యజేస్తోంది.ఒకప్పుడు పెద్దగా ఆదరణ లేని సన్నరకాలకు ఇప్పుడు ఎక్కడలేని డిమాండ్ పెరిగింది. జనవరి, ఫిబ్రవరి నెలల్లో రూ. 15 వేల వద్ద ఉన్న 'తేజ' రకం ధర, ప్రస్తుతం రూ. 19,500కు చేరువయ్యింది.



# విశాఖలో కుమారస్వామి- స్టీల్ ప్లాంట్ రోడ్ మ్యాప్ ఆయన చేతిలో



**అనకాపల్లి జిల్లా :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూ టమి ప్రభుత్వం.. పెట్టుబడులకు ప్రాధాన్యత ఇస్తోంది. పారిశ్రామికరంగ పురోగతి దిశగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో నేడు అన కాపల్లి జిల్లా నక్కపల్లి రాజయ్యపేటలో ఆర్సెల ర్‌మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా స్టీల్ ప్లాంట్ కు ప్రభుత్వం శ్రీకారం చుట్టనుంది.చంద్రబాబు ఈ ప్లాంట్ కు శంకుస్థాపన చేయనున్నారు. 1.3 లక్షల కోట్ల రూపాయల ఉక్కు ఫ్యాక్టరీ ఇది. ఈ కార్యక్రమంలో కేంద్ర భారీ పరిశ్ర ామలు, ఉక్కు శాఖ మంత్రి హెచ్ డీ కుమారస్వామి, ఆర్సెలర్‌మిట్టల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ నివాస్ మిట్టల్, ఇండియా ఛైర్మన్ ఆదిత్య మిట్టల్ పాల్గొననున్నారు. 5,400 ఎకరాల్లో రెండు దశల్లో నిర్మించే ఈ ఇంటి గ్రేటెడ్ ప్లాంట్‌కు 18 మిలియన్ టన్నుల వార్షిక ఉత్పత్తి సామర్థ్యం ఉంటుంది. లక్ష మందికి ఉపాధి లభిస్తుందని అంచనా.తొలి దశలో 70,000 కోట్ల రూపాయల పెట్టుబడితో 7.3 మిలియన్ టన్నుల సామర్థ్యం గల కర్మాగారం ఏర్పాటు అవుతుంది. రెండో దశలో అదనంగా 10.5 మిలియన్ టన్నుల సామర్థ్యం చేరుతుంది. ఈ గ్రీన్‌ఫీల్డ్ కర్మాగారం భారత ఉక్కు మార్కెట్ డిమాండ్‌ను తీర్చడంలో కీలకం. కాగా ఈ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడానికి హెచ్ డీ కుమారస్వామి, కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ విశాఖపట్నానికి చేరుకున్నారు.అదే సమయంలో విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కూడా ఆయన సందర్శించనున్నారు.

# విస్తరించిన ఉపరితల ఆవర్తనం ఏపీలో 15 జిల్లాల్లో వర్షాలు

నడివేసవిలో ఏపీని వర్షాలు పలకరిస్తోన్నాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తన ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు దంచికొడుతున్నాయి. నిన్నటివరకు ఉత్తరాంధ్ర మొదలుకుని రాయలసీమ వరకూ పలు చోట్ల చెప్పుకోదగ్గ స్థాయిలో వర్షపాతం నమోదైంది. ఎండ వేడి నుంచి కొంత ఉపశమనాన్ని కలిగించినప్పటికీ- రైతులకు అపార నష్టాన్ని మిగిల్చాయి. మామిడి పంట చేతికి అందుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో వర్షాలు కొంతమేర దెబ్బకొట్టాయి. ఉత్తరాంధ్ర తీరప్రాంతం, పశ్చిమ-మధ్య బంగాళాఖాతంపై ఈ ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఇది మరింత విస్తరించింది. దీని ప్రభావంతో నేడు ఉత్తరాంధ్ర నుంచి రాయలసీమ వరకూ అక్కడక్కడ తేలికపాటి జల్లులు పడొచ్చని ఏపీ విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించింది. నేడు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం,



అల్లూరి సీతారామరాజు, పోలవరం, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ జిల్లాల్లో అక్కడక్కడ ఓ మోస్తరు వర్షం పడే అవకాశం ఉంది.
అలాగే- తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల్లో కొన్నిచోట్ల ? పిడుగులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. వీటితో పాటు బాపట్ల, పల్నాడు, అవకాశం ఉందని వివరించింది.

# మచిలీపట్నం జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు



కోర్టులకు బాంబు బెదిరింపులు ఈ మధ్యకాలంలో సర్వసాధారణం అయ్యాయి. ఇవాళ కూడా ఉదయం ములుగు జిల్లాకు బాంబు బెదిరింపు వచ్చింది. అయితే పోలీసులు తనిఖీ చేయగా.. ఎలాంటి బాంబు లేదని తేలింది. దాంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు. ఆ ఘటనను మరువకముందే తాజాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కృష్ణా జిల్లాలోని మచిలీపట్నం డిస్ట్రిక్ట్ కోర్టుకు బాంబుబెదిరింపు వచ్చింది.కోర్టు ప్రాంగణంలో బాంబు ఉందంటూ జిల్లా న్యాయమూర్తికి మెయిల్ రావడంతో సిబ్బంది అప్రమత్తమయ్యారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చారు. అనంతరం బాంబు, డాగ్ స్క్వాడ్ బృందాలు ఘటనా ప్రాంతానికి చేరుకుని కోర్టు పరిసరాల్లో విస్తృతంగా తనిఖీలు చేపట్టాయి. భద్రతా కారణాల దృష్ట్యా కోర్టు ప్రాంగణంలోకి ప్రజలను అనుమతించలేదు. ఈ తనిఖీల్లో బాంబు లేదని తేలడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు.

# తిరుమల వడ్డీకాసులవాడికి వచ్చిన ఆదాయం ఎంతంటే



**తిరుమల :** ఆపదమొక్కుల వాడు, ఆపద్బాంవుడు వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు భక్తులు వివిధ ప్రాంతాల నుంచి తరలి వస్తున్నారు. తిరుమలలో అన్ని కంపార్టుమెంట్లు నిండి శిలా తోరణం వరకు భక్తులు క్యూలైన్లో నిలబడ్డారు.ఆదివారం స్వామివారిని 86,091 వేల మంది భక్తులు దర్శించుకోగా 29,664 మంది తలనీలాలు సమర్పిం చుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల శ్రీవారి హుండీ ఆదాయం రూ. 4.12 కోట్లు వచ్చిందని ఆలయ అధికారులు పేర్కొన్నారు.వైభవంగా ఊరేగారు.

# వేసవిలో అరకు, విశాఖ టూర్ స్పెషల్ ఆఫర్ 3 రోజులు, ప్యాకేజీ ఇలా


**విశాఖ :** వేసవి స్పెషల్ ప్యాకేజీ ప్రకటించింది. వేసవిలో ప్రకృతి, పర్యాటక ప్రేమికులు ఎంతగానో ఈ రెండు ప్రాంతాలకు టూర్ ఖరారు చేసింది. మూడు రోజుల పాటు ఈ రెండు ప్రాంతాల్లో పర్యటిం చే విధంగా షెడ్యూల్ ఫిక్స్ అయింది. ఈ మేరకు ధరలను ప్రకటించారు. విశాఖ సముద్రతీరంతో పాటుగా అరకులో ప్రకృతి సోయగాలను వీక్షించేలా ఈ సరి కొత్త టూర్ ప్లాన్ ఆఫర్ చేస్తోంది. ఇందు కోసం పూర్తి వివరాలను అధికారులు వెల్లడించారు.వరుసగా ప్రత్యేక ప్యాకేజీలను ప్రకటిస్తోంది. విశాఖలోని ఎంపిక చేసిన ప్రాంతాల నుంచి ఈ ప్యాకేజీల్లో భాగంగా పికప్ పాయింట్లను ఏర్పాటు చేసారు. పికప్ చేసుకున్నవారిని హోటల్ కు తీసుకెళ్లి.. లంచ్ తరువాత టూర్ ప్రారంభిస్తారు. ముందుగా తోట్ల కొండ, బుద్ధిస్ట్ కాంప్లెక్స్, కైలాస గిరి, రిషికొండ బీచ్ సందర్శించి.. తిరిగి హెటల్ కు తీసుకెళ్తారు. అక్కడే రాత్రి భోజనం ఉంటుంది. ఇక, రెండో రోజు ఉదయం 8 గంటలకు అరకు టూర్ ప్రారంభం అవుతుంది. పద్మాపురం గార్డెన్స్, ట్రైబర్ మ్యూజియం, అనంతగిరి కాఫీ ప్లాంటేషన్, గాలి కొండ వ్యూ పాయింట్, చివరగా బొర్రా గుహలు వీక్షించి విశాఖపట్నం బయల్దేరుతారు. రాత్రి అక్కడే భోజనం, బస ఉంటుంది. కాగా, ఇక.. మూడో రోజు ఉదయం అల్పాహారం తరువాత సబ్ మెరైన్ మ్యూజియం సందర్శనకు వెళ్తారు. రామానాయుడు ఫిల్మ్ స్టూడియో, బీచ్ రోడ్ మీదుగా తిరిగి ఎయిర్ పోర్టు, బస్టాండ్ రైల్వే స్టేషన్ చేరుకోవడంతో యాత్ర ముగుస్తుంది.
ప్యాకేజీ వివరాలుకాగా, ఈ టూర్ నిత్యం



అందుబాటులో ఉంటుంది. ఇక.. ఈ ప్యాకేజీ కోసం సింగిల్ ఆక్యుపెన్సీ రూ.20,035, డబల్ ఆక్యుపెన్సీ రూ.10,860, ట్రిబుల్ ఆక్యుపెన్సీ రూ.8,450, కాగా, చైల్డ్ విత్ బెడ్ రూ.6,220, చైల్డ్ విత్‌ఔట్ బెడ్ రూ.3770 చార్జి ఉంటుంది. నలుగురు నుంచి ఆరుగురు బుక్ చేసుకుంటే కంఫర్ట్ క్లాస్ డబల్ ఆక్యుపెన్సీ రూ.9800, రూ.6290గా అధికారులు వెల్లడించారు.


RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# కోతి మెడలోకి దూసుకెళ్లిన బాణం.. నాలుగు రోజుల్లో రెండో దాడి



**ముంబై:** కోతులపై దాడులు పెరుగుతున్నాయి. వేటగాళ్లు బాణాలతో దాడులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఒక కోతి మెడలోకి బాణం చొచ్చుకెళ్లింది. గత నాలుగు రోజుల్లో ఇలాంటి దాడులు రెండు జరిగాయి. దీంతో జంతు ప్రేమికులు, అటవీశాఖ అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు.మహారాష్ట్రలోని థానే జిల్లాలో తాజా సంఘటన జరిగింది. థానేలోని ఒక ప్రాంతంలో కోతి మెడలోకి బాణం దిగింది. దీంతో బాధతో అది అల్లాడింది. గమనించిన స్థానికులు వన్యప్రాణి సంక్షేమ సంఘం, అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు.కాగా, థానే వన్యప్రాణి సంక్షేమ సంఘం సభ్యులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. యెయూర్ రేంజ్ అటవీ శాఖ అధికారుల సహాయంతో ఆ కోతిని సురక్షితంగా పట్టుకున్నారు. మెడ ద్వారా ప్రవేశించిన బాణం దవడ దగ్గర నుంచి బయటకు వచ్చినట్లు గమనించారు. ఆ కోతిని పశు వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వేటగాడు బాణంతో దాడి చేసినట్లు అనుమానిస్తున్నారు. వన్యప్రాణి సంరక్షణ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మరోవైపు నాలుగు రోజుల కిందట ముంబైలోని సంజయ్ గాంధీ జాతీయ పార్కు సమీపంలో కూడా ఇలాంటి సంఘటన జరిగింది. ఒక కోతి కడుపులోకి బాణం దిగింది. తీవ్రంగా గాయపడిన దానిని స్థానికులు గమనించారు. సమాచారం తెలుసుకున్న రెస్కింక్ అసోసియేషన్ ఫర్ వైల్డ్‌లైఫ్ వెల్ఫేర్, అటవీ శాఖ బృందాలు సహాయక చర్యలు చేపట్టారు. కోతిపై బాణంతో దాడి చేసిన వ్యక్తిని గుర్తించేందుకు ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజ్‌ను పరిశీలిస్తున్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని అటవీశాఖ అధికారులు హెచ్చరించారు.

# ఇద్దరు భార్యలు, 18 మంది పిల్లలున్న వ్యక్తి.. హత్య చేసిన ప్రియురాలు





**లక్నో:** ఒక వ్యక్తికి ఇద్దరు భార్యలు, 18 మంది పిల్లలున్నారు. గ్రామ మాజీ సర్పంచ్ అయిన అతడికి ఒక మహిళతో వివాహేతర సంబంధం ఏర్పడింది. ఆ బంధాన్ని ముగించాలని భావించిన ప్రియురాలు అతడ్ని హత్య చేసింది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రతాప్‌గఢ్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. సుమేర్‌పూర్ గ్రామం మాజీ సర్పంచ్ ముస్తాకా గుల్షన్ అలియాస్ మున్నాకు ఇద్దరు భార్యలున్నారు. ఒక్కో భార్య ద్వారా ఆరుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు చొప్పున మొత్తం 18 మంది పిల్లలున్నారు. ఒక కుమారుకు వివాహమైంది.కాగా, ఆ గ్రామానికి చెందిన సుమన్ దేవి భర్త పని నిమిత్తం వేరే ప్రాంతంలో నివసిస్తున్నాడు. దీంతో ఒంటరిగా ఉంటున్న ఆమెకు మున్నా సహాయం చేసేవాడు. ఈ క్రమంలో వారిద్దరి మధ్య వివాహేతర సంబంధం ఏర్పడింది. ఈ నేపథ్యంలో తనను తరచుగా కలవాలని సుమన్ దేవిని మున్నా ఒత్తిడి చేయడంతోపాటు బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడు.మరోవైపు మున్నా వేధింపుల నేపథ్యంలో అతడితో సంబంధాన్ని ముగించాలని సుమన్ దేవి భావించింది. దీంతో అతడ్ని అంతం చేయాలని ఆమె నిర్ణయించింది. తన సోదరుడితో కలిసి ప్లాన్ వేసింది. మార్చి 18న మున్నాను తన పుట్టింటికి సుమన్ దేవి పిలిచింది. అతడు ఆ ఇంటికి చేరుకోగా ఆమె సోదరుడు, అతడి సహచరులు కలిసి ఐరాన్ రాడ్లతో కొట్టి చంపారు. మున్నా మృతదేహాన్ని గోనె సంచిలో కుక్కి కాలువలో పడేశారు.కాగా, మున్నా అదృశ్యంపై అతడి కుటుంబం పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారు. మున్నా బైక్‌ను ఒకచోట గుర్తించారు. మొబైల్ ఫోన్ కాల్ రికార్డ్స్ ద్వారా ప్రియురాలు సుమన్ దేవిని అతడు కలిసినట్లు పోలీసులు తెలుసుకున్నారు. దీంతో ఆమెనుప్రశ్నించారు.

# తమిళనాడులో ఎన్డీయే సీట్ల ఒప్పందం ఖరారు..



**చెన్నై:** త్వరలో జరుగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ కోసం సీట్ల ఒప్పందాన్ని ఎన్డీయే ఖరారు చేసింది. మొత్తం 234 స్థానాలకు గాను 178 స్థానాల్లో అన్నాడీఎంకే, 27 స్థానాల్లో బీజేపీ పోటీ చేయనున్నాయి. కూటమిలోని ఇతర భాగస్వామ్య పక్షాలైన అన్బుమణి రామదాస్ నేతృత్వంలోని పీఎంకేకు 18, టీటీవీ దినకరన్‌కు చెందిన ఏఎంఎంకేకు 11 సీట్లు కేటాయించారు.కాగా, ఎన్డీయే కూటమిలో అంతర్గత చర్చలు సజావుగా సాగాయని అన్నాడీఎంకే నేత ఎడప్పాడి కె. పళనిస్వామి (ఈపీఎస్) తెలిపారు. సీట్ల కేటాయింపులు అధికారికంగా ఖరారయ్యాయని చెప్పారు. ఇతర పార్టీలతో చర్చలు కొనసాగుతున్నాయని, వారికి కేటాయించే సీట్ల వివరాలను త్వరలోనే ప్రకటిస్తామని అన్నారు. ఎన్డీయేను 'విజయ కూటమి'గా ఆయన అభివర్ణించారు. అన్ని సీట్లలో విజయం సాధించి, ఏఐఏడీఎంకే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ధీమా వ్యక్తం చేశారు.మరోవైపు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమిళనాడు ప్రజలు డీఎంకే-కాంగ్రెస్ కూటమిని తిరస్కరిస్తారని బీజేపీ తమిళనాడు ఇన్‌చార్జ్, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తెలిపారు. మహారాష్ట్ర, హర్యానా, బీహార్, ఢిల్లీలో మాదిరిగానే తమిళనాడు ఓటర్లు ఎన్డీయేను గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తమిళనాడును అత్యంత క్లిష్ట పరిస్థితుల్లోకి నెట్టిన దుష్ట శక్తి అయిన డీఎంకే, దాని భాగస్వాములకు వ్యతిరేకంగా పోరాటాన్ని ప్రారంభిస్తామని ఆయన అన్నారు.

# మన వాయుసేనలో పాక్ గూఢచారి దేశ భద్రతను పాకిస్థాన్‌కు తాకట్టు





**అస్సాం:** భారత గగనతలాన్ని రక్షించే వాయుసేన కోటలో ఒక 'అంతర్గత శత్రువు' తిష్టవేసి, దేశ భద్రతను పాకిస్థాన్‌కు తాకట్టు పెట్టాడు. యుద్ధ విమానాల కదలికలు, క్షిపణి వ్యవస్థల రహస్యాలను శత్రు దేశానికి చేరవేస్తూ 'విభీషణుడి' పాత్ర పోషించిన వాయుసేన పౌర ఉద్యోగి సుమిత్ కుమార్ ఉదంతం ఇప్పుడు దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. రాజస్థాన్ ఇంటెలిజెన్స్, ఎయిర్ ఫోర్స్ నిఘా వర్గాలు జరిపిన మెరుపు దాడిలో ఈ భారీ గూఢచారి నెట్‌వర్క్ గుట్టు రట్టయింది.
ఈ ఆపరేషన్ ఒక చిన్న అనుమానంతో మొదలైంది. ఈ ఏడాది జనవరిలో జైసల్మేర్‌కు చెందిన ఝుబారా రామ్ అనే వ్యక్తిని రాజస్థాన్ పోలీసులు అరెస్ట్ చేయగా, విచారణలో విస్తుపోయే నిజాలు బయటపడ్డాయి. పాక్ హ్యాండ్లర్లతో నిరంతరం టచ్‌లో ఉన్న ఒక 'పెద్ద చేప' గురించి రామ్ సమాచారం ఇచ్చాడు. ఆ క్లూ ఆధారంగా దర్యాప్తు చేయగా.. అస్సాంలోని చబువా ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో మల్టీ-టాస్కింగ్ స్టాఫ్‌గా పనిచేస్తున్న 36 ఏళ్ల సుమిత్ కుమార్ అసలు రంగు బయటపడింది.

**డబ్బు కోసం దేశద్రోహం: సోషల్ మీడియానే ఆయుధం!**

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు చెందిన సుమిత్ కుమార్, 2023 నుంచే పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీలతో చేతులు కలిపినట్లు తేలింది. కేవలం కొన్ని వేల రూపాయల ఆశ చూపి పాక్ హ్యాండ్లర్లు ఇతడిని బుట్టలో వేసుకున్నారు. తన ఉద్యోగ హోదాను అడ్డం పెట్టుకుని, వాయుసేనలోని అత్యంత సున్నితమైన సమాచారాన్ని సేకరించి సోషల్ మీడియా ద్వారా సరిహద్దులు దాటించాడు.యుద్ధ విమానాలు, క్షిపణి వ్యవస్థల మోహరింపు వివరాలు. చబువా, బికనీర్ (నల్) వంటి కీలక ఎయిర్ బేస్‌ల మ్యాపులు. కీలక అధికారులు, సిబ్బంది వ్యక్తిగత వివరాలు. వీటన్నింటినీ సుమిత్ దొంగచాటుగా పాకిస్థాన్‌కు చేరవేశాడు. అంతటితో ఆగకుండా, తన పేరు మీద ఉన్న మొబైల్ నంబర్లతో పాక్ గూఢచారులు సోషల్ మీడియా అకౌంట్లు సృష్టించుకోవడానికి కూడా సహకరించి వారికి వెన్నుదన్నుగా నిలిచాడు. సుమిత్ కుమార్ కదలికలపై పక్కా ఆధారాలు సేకరించిన రాజస్థాన్ ఇంటెలిజెన్స్, ఎయిర్ ఫోర్స్ ఇంటెలిజెన్స్ బృందాలు అస్సాంలోని దిబ్రూగఢ్ జిల్లా చబువాలో సంయుక్త దాడి నిర్వహించాయి. అతడిని అరెస్ట్ చేసి విచారణ నిమిత్తం జైపూర్‌కు తరలించారు. మార్చి 22న 1923 నాటి 'అఫీషియల్ సీక్రెట్స్ యాక్ట్' (అధికార రహస్యాల చట్టం), 2023 బీఎన్ఎస్ చట్టం కింద కఠినమైన సెక్షన్లతో కేసు నమోదు చేశారు.ఈ గూఢచారి నెట్‌వర్క్ కేవలం సుమిత్ కుమార్‌తో ముగిసిపోలేదని, దీని వెనుక ఇంకా పెద్ద తలకాయలు ఉన్నాయని అధికారులు అనుమానిస్తున్నారు. పాకిస్థాన్ మద్దతుతో నడుస్తున్న ఈ విస్తృత నెట్‌వర్క్‌లో ఇతర లింక్‌లు, ఆపరేటివ్‌లను గుర్తించడానికి దర్యాప్తు ముమ్మరం చేశారు. దేశ రక్షణలో కీలకమైన వాయుసేనలో ఇలాంటి చొరబాటు జరగడం భద్రతా వర్గాలను ఉలిక్కిపడేలా చేసింది.

# ప్రిలిమినరీ పరీక్ష తర్వాత అన్సర్ కీని యూపీఎస్సీ రిలీజ్ చేస్తుంది: కేంద్రం




**న్యూఢిల్లీ:** ప్రతి ఏడాది యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అయితే సివిల్స్ ప్రిలిమినరీ పరీక్షలు ముగియగానే.. యూపీఎస్సీ ఆ పరీక్షకు చెందిన ఆన్సర్ కీని రిలీజ్ చేస్తుందని కేంద్ర ప్రభుత్వం చెప్పింది. రాజ్యసభలో మంత్రి దీనిపై లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు. యూపీఎస్సీ వెబ్‌సైట్‌లో జవాబు పత్రాన్ని రిలీజ్ చేయనున్నారు. ఐఏఎస్, ఐఎఫ్ఎస్, ఐపీఎస్‌లను ఎంపిక చేసేందుకు యూపీఎస్సీ ప్రతి ఏడాది ప్రిలిమినరీ, మెయిన్స్, ఇంటర్వ్యూలు నిర్వహిస్తుంది.అయితే సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం ప్రిలిమినరీ పరీక్షల జవాబు పత్రాన్ని రిలీజ్ చేసేందుకు మార్గదర్శకాలు రూపొందించినట్లు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ తెలిపారు. లిఖితపూర్వక సమాధానం ఇస్తూ.. 2026 సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్షల నుంచి ఈ విధానాన్ని మొదలు పెట్టనున్నట్లు మంత్రి చెప్పారు. యూపీఎస్సీ నిర్వహించే అన్ని పరీక్షలకు ఇది వర్తిస్తుందన్నారు. అయితే ప్రిలిమినరీ పరీక్షల మార్కులను మాత్రం తుది ఫలితాలు వెల్లడించిన తర్వాతే డిక్లేర్ చేస్తామని మంత్రి పేరొ న్నారు.ఆన్సర్ షీట్ల విశ్లేషణకు చెందిన సమగ్రమైన వివరాలను యూపీఎస్సీ వెబ్‌సై ట్‌లో పొందుపరచనున్నట్లు చెప్పారు.

# వేసవిలో ఈ చల్లని ప్రాంతాలకు వెళ్తే ఆ కిక్కే వేరప్పా..









**న్యూఢిల్లీ:** వేసవి సెలవులు వచ్చేస్తున్నాయి. పిల్లలకు దాదాపు నెల రోజుల పాటు సమ్మర్ హాలీడేస్ ఉంటాయి. అయితే వేసవిలో చాలామంది వివిధ ప్రాంతాలకు టూర్ లకు వెళ్తుంటారు. మరికొంతమంది విదేశాలకూ వెళ్తుంటారు. ఎండల ధాటికి తట్టుకునేందుకు చాలామంది పర్యటకులు హిల్ స్టేషన్స్, మంచు కొండల్లో విహరించేందుకు ఆసక్తి చూపిస్తుంటారు. మరి ఆ ప్రాంతాలు ఏంటి..? ఆ వివరాలు ఏంటి ఇక్కడ చూద్దాం..ఓవైపు ఎండలు ముదుర తున్నాయి. ఏప్రిల్, మే నెలలు రాకముందే మార్చిలోనే వేసవి ఉష్ణోగ్రతలు అధికం అవుతున్నాయి. ఈ మండు వేసవిని తట్టుకునేందుకు చాలా మంది చల్లని ప్రదేశాలకు వెళ్తుంటారు. అలా పర్వతాలు, అడవులు, వ్యాలీలు.. ఇలా హిమాలయ పర్వతాల నుంచి దక్షిణాదిలోని కాఫీ, టీ తోటలు, హిల్ స్టేషన్స్ వరకూ చాలా పర్యటక ప్రాంతాలు పర్యటకుల్ని కనువిందు చేస్తున్నాయి.వేసవిలో లద్దాఖ్ ప్రముఖ పర్యాటక ప్రాంతంగా నిలుస్తోంది. లద్దాఖ్ ను ల్యాండ్ ఆఫ్ హై పాసెస్ గా పిలుస్తుంటారు. లద్దాఖ్ కు లేహ్, కార్గిల్ ఉమ్మడి రాజధానులుగా ఉన్నాయి. లదాద్ఖ్.. భౌగోళికంగా ప్రపంచ ంలోనే ఎత్తయిన ప్రదేశంగా ఉంది. ఇక్కడి ప్రసిద్ధ పాంగాంగ్ సరస్సు, నుబ్రా వ్యాలీ, ప్రపంచంలోనే ఎత్తయిన మోటరబుల్ రోడ్డు ఉన్నాయి.
అరుణాచల్ ప్రదేశ్ లోని తవాంగ్.. పర్యటకులను ఆకర్షించే అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా ఉంది. తవాంగ్ ను సూర్యుడు మొదట ఉదయించే ప్రాంతంగా చెబుతారు. ఇక్కడ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బౌద్ధమఠం నెలకొని ఉంది. ఇక్కడి నురనాంగ్ జలపాతాన్ని జంగ్ ఫాల్స్ అని కూడా పిలుసు ంటారు. హిమాచల్ ప్రదేశ్ లోని స్పిటి వ్యాలీ కోల్డ్ డెజర్ట్ గా పేరుగాంచింది. ఇది భారత్- టిబెట్ మధ్యలో ఉంటుంది. ఇక్కడ ప్రసిద్ధ బౌద్ధమఠం అయిన కీ మోనాస్టరీ ఉంది. ప్రపంచంలోనే ఎత్తయిన ప్రదేశాలు నిలుస్తున్నాయి.

# ఆలయంలో రెచ్చిపోయిన పూజారులు.. భక్తులను ఈడ్చుకెళ్లి పిడిగుద్దులు



**ముంబై:** ఒక ఆలయంలోని పూజారులు రెచ్చిపోయారు. కొందరు భక్తులను ఈడ్చుకెళ్లారు. వారిని కొట్టడంతోపాటు పిడిగుద్దులు కురిపించారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. మహారాష్ట్రలోని కొల్హాపూర్‌లో ఈ సంఘటన జరిగింది. స్థానిక జ్యోతిబా ఆలయంలో ఆదివారం ఉదయం ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.కాగా, సాంప్రదాయ ప్రదక్షిణ, హారతి సమయంలో కొందరు భక్తులు దురుసుగా ప్రవర్తించినట్లు ట్రస్ట్ ఆరోపించింది. హారతి కార్యక్రమానికి వారు అంతరాయం కలిగించినట్లు తెలిపింది. పదేపదే హెచ్చరించినప్పటికీ వారు వినిపించుకోలేదని, పూజారులపై గులాల్ విసిరారని ట్రస్ట్ ఆరోపించింది. ఈ గందరగోళంలో సాంప్రదాయ తలపాగాలు కిందపడిపోవడంతో పూజారులు ఆగ్రహించినట్లు వెల్లడించింది.మరోవైపు పరిస్థితి అదుపు తప్పడంతో సుమారు 20 మంది పూజారులు నిందితులైన భక్తులను ఆలయ ప్రాంగణంలోకి ఈడ్చుకెళ్లి కొట్టారు. భయ ంతో పారిపోవడానికి వారు ప్రయ త్నించగా తిరిగి లాక్కెళ్లి మళ్లీ కొట్టారు. ఆ భక్తులపై పిడిగుద్దులు కురిపించారు. దీంతో ఆ ఆలయం వద్ద గందరగోళం చెలరేగింది. అక్కడకున్న పోలీ సులు జోక్యం చేసుకున్నారు. పరిస్థితిని అదుపుచేశారు.కాగా, ఈ సంఘటనకు సంబంధించిన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక

# సొంత నిర్ణయాలు తీసుకునే స్థితిలో భారత్ లేదు, అంతా అమెరికా చేతిలోనే- కేరళ సీఎం పినరయి విజయన్



**కేరళ :** పశ్చిమాసియా ఉద్రిక్తతలతో దేశంలో పెరుగుతున్న వంటగ్యాస్ ధరలు, కుదేలవుతున్న చిన్న తరహా పరిశ్రమలు, అంతర్జాతీయ వేదికపై భారత విదేశాంగ విధానంపై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీజేపీ నేతృత్వంలోని భారత ప్రభుత్వం ప్రస్తుతం స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోలేని పరిస్థితిలో ఉందని కేరళ సీఎం పినరయి విజయన్ ఆరోపించారు. సొంత వ్యూహాత్మక నిర్ణయాల కోసం అమెరికా ఆమోదం కోసం భారత్ వేచి చూసే పరిస్థితి దాపురించిందని దుయ్యబట్టారు. ఇది భారత సార్వభౌమాధికారానికి పెను ముప్పుగా ఆయన అభివర్ణించారు. కేంద్ర ప్రభుత్వం అమెరికా ప్రయోజనాలకు అనుగుణంగా నడుచుకుంటోందని, దీనివల్ల అంతర్జాతీయ స్థాయిలో భారత్ తన స్వతంత్రతను కోల్పోతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం కన్నూర్‌లో జరిగిన ఒక బహిరంగ సభలో మాట్లాడిన ఆయన, బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలపై ధ్వజమెత్తారు. కేంద్రం దేశ సార్వభౌమాధికారాన్ని అమెరికా వద్ద తాకట్టు పెండుతోందని మండిపడ్డారు. వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరలు ఆకాశాన్ని తాకడం వల్ల హోటల్ రంగం, చిన్నతరహా పరిశ్రమలు, తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయన్నారు. కేంద్రం కావాలనే ధరలను పెంచుతూ చిన్న వ్యాపారాలను మూతపడేలా చేస్తోందన్నారు. వీటిని ప్రజా వ్యతిరేక నిర్ణయాలుగా ఆయన అభివర్ణించారు. కేంద్రం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం వెనుక కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలే దాగి ఉన్నాయని, సామాన్య ప్రజల క్షేమాన్ని ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఆయన ఆరోపించారు. వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరలు ఆకాశాన్ని తాకడం వల్ల హోటల్ రంగం, చిన్నతరహా పరిశ్రమలు, తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయన్నారు. కేంద్రం కావాలనే ధరలను పెంచుతూ చిన్న వ్యాపారాలను మూతపడేలా చేస్తోందన్నారు. వీటిని ప్రజా వ్యతిరేక నిర్ణయాలుగా ఆయన అభివర్ణించారు. కేంద్రం తీసుకుంటున్న ప్రతి నిర్ణయం వెనుక కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలే దాగి ఉన్నాయని, సామాన్య ప్రజల క్షేమాన్ని ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని ఆయన ఆరోపించారు. ముడి చమురు రవాణాలో అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధిని ఇరాన్ దాదాపుగా మూసివేసింది. దీని వల్ల భారత్‌తో సహా అనేక దేశాలకు చమురు సరఫరా మందగించింది. ఈ సంక్షోభాన్ని కేంద్ర ఎదుర్కోలేకపోతోందని, తద్వారా భారతీయులపై ఆర్థిక భారం పెరుగుతోందని పినరయి విజయన్ విమర్శించారు. పెరిగిన ఉద్రిక్తతలు

ఇదిలా ఉండగా, పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు అంతకంతకూ పెరుగుతున్నాయి. ఫిబ్రవరి 28న అమెరికా- ఇజ్రాయెల్ జరిపిన సంయుక్త సైనిక దాడుల్లో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ మరణించడం తర్వాత పశ్చిమాసియా ఒక్కసారిగా భగ్గుమన్నది. దీనికి ప్రతిచర్యగా ఇరాన్, గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలపై దాడులు చేయడం, అంతర్జాతీయ నౌకాయాన మార్గాల్లో అశాంతి సృష్టించడం వల్ల ప్రపంచ ఇంధన సరఫరా వ్యవస్థ అతలాకుతలమైన విషయం తెలిసిందే. కేంద్రం చర్యలుదేశంలో తలెత్తుతున్న గ్యాస్ కొరతను అధిగమించేందుకు కేంద్రం సైతం చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ రంగంలోకి దిగింది. వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ల లభ్యతపై ఆందోళనలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో, సిటీ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలకు కేంద్రం కీలక ఆదేశాలు జారీ చేసింది. హోటళ్లు, రెస్టారెంట్లు, క్యాంటీన్లలో వంటగ్యాస్ సిలిండర్లకు బదులుగా పైపుడ్ నేచురల్ గ్యాస్ కనెక్షన్లను త్వరితగతిన అందించాలని సూచించింది. గ్యాస్ మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అనుమతులను వెంటనే మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలతో పాటు సంబంధిత శాఖలను కేంద్రం సూచించింది. పశ్చిమాసియాలో యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో, దేశంలో ఇంధన నిల్వలు, సరఫరా సక్రమంగా ఉండేలా చూడటానికి నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నట్లు మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

# పాకిస్థాన్‌కు గూఢచర్యం.. వాయుసేన ఉద్యోగి అరెస్ట్



**పాకిస్థాన్ :** పాకిస్థాన్ కు గూఢచర్యం చేస్తోనట్లు వచ్చిన ఆరోపణలపై భారత వాయుసేనలోని ఉద్యోగిని రాజస్థాన్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడికి పాక్ హ్యాండ్లర్లతో విస్తృత పరిచయాలు ఉన్నట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. ఓ కేసు దర్యాప్తులో తీగ లాగితే.. ఈ లీకుల విషయం బయటపడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..ఈ ఏడాది జనవరిలో రాజస్థాన్‌లోని జైసల్మేర్‌కు చెందిన జబరా రామ్ అనే వ్యక్తిని ఓ కేసులో పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. అతడిని ప్రశ్నించగా పోలీసులకు షాకింగ్ విషయాలు తెలిశాయి. పాక్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీలతో ఎయిర్ ఫోర్స్‌లో పని చేసే సుమిత్ కుమార్ సంబంధాలు ఉన్నట్లు తెలిసింది. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు చెందిన 36 ఏళ్ల సుమిత్.. అస్సాంలోని చబువా ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో మల్టీ టాస్కింగ్ విభాగంలో పనిచేస్తున్నాడు. తన ఉద్యోగాన్ని అడ్డం పెట్టుకొని ఇండియన్ ఎయిర్ ఫోర్స్‌కు చెందిన కీలక సమాచారాన్ని పాక్‌కి అందించినట్లు దర్యాప్తులో తేలింది. డబ్బు కోసం అతడే ఈ సమాచారాన్ని సోషల్ మీడియా వేదికగా పాక్ హ్యాండ్లర్లకు షేర్ చేసినట్టు పోలీసులు గుర్తించారు. 2023 నుంచి పాకిస్థానీ ఇంటెలిజెన్స్ ఏజెన్సీతో సంబంధాలు ఉన్నట్లు దర్యాప్తు అధికారులు తెలిపారు. వారి నుంచి డబ్బు తీసుకొని.. యుద్ధ విమానాలు, క్షిపణుల వ్యవస్థ, ఎయిర్‌ఫోర్స్ అధికారులు, ఉద్యోగులకు సంబంధించిన కీలక సమాచారాన్ని పాకిస్థాన్‌కు చేరవేసినట్టు తేలింది. నిందితుడిపై అధికార రహస్యాల చట్టం-1923, బీఎన్‌ఎస్- 2023లోని సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు. సుమిత్‌ను అరెస్ట్ చేసేందుకు రాజస్థాన్ ఇంటెలిజెన్స్‌తో పాటు ఎయిర్‌ఫోర్స్ ఇంటెలిజెన్స్‌గా ఆపరేషన్ నిర్వహించాయి.

# ఎర్రకోట ఉగ్రదాడి కేసు జమ్ముకశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో ఎన్‌ఐఏ సోదాలు



**ఢిల్లీ :** గతేడాది కలకలం రేపిన ఢిల్లీ ఎర్రకోట పేలుడు కేసు దర్యాప్తులో భాగంగా జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్‌ఐఏ) సోమవారం సోదాలు నిర్వహిస్తోంది. కశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో సోదాలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. రఫీయాబాద్, హంద్వారా, కుప్వారా, కుల్గాం తోపాటు మరికొన్ని ప్రదేశాల్లో ఏకకాలంలో తనిఖీలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఉగ్ర కేసుతో లింకులకు సంబంధించి ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. వ్యాపారీ ఇంట్లో సోదాలుహం ద్వారాలోని గులూరా ప్రాంతంలో ఒక వ్యాపా రవేత్త ఇంట్లో ఎన్‌ఐఏ అధికారులు సోదాలు జరిపారు. ఈ సందర్భంగా పలు కీలక పత్రాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు స్వాధీనం చేసుకున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. కుల్గాం జిల్లాలో కూడా పలు ప్రాంతాల్లో సోదాలు కొనసాగుతున్నాయి. ఆ ప్రాంతంలోని అనుమానిత ఉగ్రవాద నెట్‌వర్క్‌లపై జరుగుతున్న విస్తృత దర్యాప్తులో భాగంగానే ఈ దాడులు జరిగాయని అధికారులు తెలిపారు. అరెస్టైన డాక్టర్ ఇంటిపై రైడ్‌అలాగే రఫీయాబాద్?లోని బోనపోరా షట్లూ ప్రాంతంలో ఉన్న డాక్టర్? బిలాల్ నసీర్ మల్లా ఇంటిపై దర్యాప్తు సంస్థ సోదాలు చేసింది. ఢిల్లీ బ్లాస్ట్ కేసుకు సంబంధించి ఇప్పటికే డాక్టర్? నసీర్? మల్లాను ఎన్‌ఐఏ అరెస్ట్ చేసింది. దర్యాప్తు సంస్థ ప్రకారం, పేలుడుకు పాల్పడిన ఉమర్ నబీకి లాజిస్టిక్ సహాయం అందించడం, సాక్ష్యాలను నాశనం చేయడం వంటి ఆరోపణలు మల్లాపై ఉన్నాయి. అయితే ఆ కేసుకు సంబంధించి మార్చి మొదటి వారంలోనే పుల్వామా, కుల్గాం శోపియాన్, బారాముల్లా, కుప్వాడా జిల్లాల్లో సోదాలు నిర్వహించింది. అయితే ఆ సమయంలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ మృతి వ్యతిరేకంగా జమ్ముకశ్మీర్‌లో పెద్ద ఎత్తున నిరసనలు జరిగాయి. దీంతో దర్యాప్తు చేసేందుకు ఆటంకం కలిగిందని అధికారులు తెలిపారు. ఇప్పటికే విచారణ గడువును 45 రోజులు పెంచినట్లు సమాచార o.11 మంది అరెస్ట్‌ఉమర్ నబీకి ఆయుధాలు సరఫరా చేసిన తుఫైల్ అహ్మద్ భట్, జమీర్ అహ్మద్ అహంగర్ అనే ఇద్దరు వ్యక్తులను ఎన్‌ఐఏ ఇటీవల అరెస్ట్ చేసింది. వీరు స్లీపర్ సెల్స్‌గా ఉంటూ, ఉగ్ర సంస్థలకు సమాచారం చేరవేస్తున్నట్లు తెలిపారు. దీంతో ఈ కేసులో మొత్తం అరెస్ట్ అయిన వారి సంఖ్య 11కు చేరింది. ఇక ఈ నెల మొదట్లోనే పాటియాలా హౌస్ కోర్టు ఏడుగురు నిందితుల జ్యుడిషియల్ కస్టడీని పొడిగించింది. డాక్టర్ షాహీన్ సయ్యద్, ముఫ్తీ ఇర్ఫాన్, డాక్టర్ అదీల్ అహ్మద్, జసీర్ బిలాల్ వానీ, డాక్టర్ ముజమ్మిల్, యాసిర్ అహ్మద్ దార్, నసీర్ బిలాల్ మల్లా ఈ ఏడుగురు నిందితులకు కస్టడీని పొడిగించింది. ఢిల్లీలోని ఎర్రకోట వద్ద ఈ ఏడాది నవంబరు 10న కారు బాంబు పేలుడు జరిగింది. ఈ పేలుడు వల్ల 15 మంది మృతి చెందారు. అనేక మంది గాయపడ్డారు. ఉగ్రవాది ఉమర్ ఉన్ నబీ హ్యుందాయ్ ఐ20 కారులో ఆత్మాహుతి చేసుకొని ఈ దారుణానికి పాల్పడ్డాడు. ఈ కేసులో ఇప్పటికే పలువురిని అదుపులోకి తీసుకున్నారు. దీంట్లో అల్-ఫలా వర్సిటీకి చెందిన చాలా మంది డాక్టర్లకు సంబంధాలు ఉన్నట్లు తేలింది. దీనిపై దర్యాప్తు సంస్థలు ముమ్మరంగా విచారణ చేపట్టాయి. ఢిల్లీ పేలుడు కేసును ఎన్‌ఐఏ దర్యాప్తు చేస్తోంది. ఇందుకోసం 10 మంది సభ్యులతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. జమ్ముకశ్మీర్, ఢిల్లీ, హరియాణా పోలీసుల నుంచి కేసు డైరీలను తీసుకొని అన్ని కోణాల్లో దర్యాప్తు చేసింది. ఎన్‌ఐఏ తొలుత 2025 నవంబర్ 16న ఆమీర్ రషీద్ మీర్‌ను అరెస్ట్ చేసింది. ఆ తర్వాత మిలిగిన వారిని వేర్వేరు తేదీల్లో అరెస్ట్ చేసింది.

# దేశీయ విమానయాన సంస్థల సమ్మర్ షెడ్యూల్ రిలీజ్ చేసిన డీజీసీఏ




**న్యూ ఢిల్లీ :** దేశీయ విమానయాన సంస్థల వేసవి విమాన సర్వీసుల షెడ్యూ ల్‌ను డైరెక్టరేట్ జనరల్ ఫర్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) విడుదల చేసింది. ప్రయాణికులు సంబంధిత విమానయాన సంస్థల వెబ్‌సైట్‌ను సరిచూసుకోవాలని సూచిం చింది. అలాగే కార్యాచరణ అత్యవసర పరిస్థి తుల కారణంగా చివరి నిమిషంలో విమాన షెడ్యూల్‌లో మార్పులు జరిగితే ఆయా విమాన యాన సంస్థలను సంప్రదించాలని కోరింది. ఈ మేరకు మార్చి 29 నుంచి అక్టోబర్ 24 వరకు వర్తించే దేశీయ విమాన సర్వీసుల సమ్మర్ షెడ్యూల్‌ను సోమవారం రిలీజ్ చేసింది. విమాన ఛార్జీలపై పరిమితులు ఎత్తివేతదేశీయ విమాన ఛార్జీలపై విధించిన తాత్కాలిక పరిమితులను ఎత్తివేస్తున్నట్లు కేంద్ర పౌర విమానయాన శాఖ ఆదివారం ప్రకటించింది. ఈ నిర్ణయం మార్చి 23 (సోమవారం) నుంచి అమల్లోకి వస్తుందని తెలిపింది. గతేడాది డిసెంబర్‌లో ఇండిగో సంక్షోభం కారణంగా ప్రభుత్వం విధించిన ఈ పరిమితులను తొలగిస్తున్నట్లు పేర్కొంది. విమాన టికెట్ల ధరలపై పరిమితులు ఇకపై అవసరం లేదని తెలియజేస్తూ కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఓ ఉత్తర్వును ఆదివారం జారీ చేసింది. కాగా, ఈ నిర్ణయం మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా విమాన టికెట్ ధరలను నిర్ణయించుకోవడానికి విమానయాన సంస్థలకు అనుమతిస్తుంది.“ ఇండిగో విమాన సర్వీసులకు భారీ స్థాయిలో అంతరాయం కలగడం వల్ల టికెట్ల ధరలలో తలెత్తే అసాధారణ పెరుగుదలను అరికట్టేందుకు గతేడాది డిసెంబరు 6న విమాన ఛార్జీలపై తాత్కాలిక పరిమితులు విధించాం. ప్రయాణీకుల ప్రయోజనాలను కాపాడడానికి, విమాన టికెట్లు అందుబాటులో ఉండేలా చూసేందుకు ఆ నిర్ణయం తీసుకున్నాం. ప్రస్తుతం విమాన సంస్థల కార్యకలాపాలు సద్దుమణిగాయి. అందుకే గతేడాది డిసెంబర్‌లో విధించిన ఛార్జీల పరిమితిని 2026 మార్చి 23 నుంచి ఉపసంహరించుకుంటున్నాం.” అని కేంద్ర పౌర విమానరద్దు!మరోవైపు, యాన శాఖ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి’దేశీయ విమాన ఛార్జీలపై విధించిన తాత్కాలిక పరిమితులను ఎత్తివేసినప్పటికీ, విమానయాన సంస్థలు ధరల విషయంలో క్రమశిక్షణ పాటించాలని పౌరదర్శకంగా, మార్కెట్ వాలని సూచించింది. అలాగే ప్రయాణీకుల ప్రయోజనాలపై ప్రతికూల ప్రభావం పడకుండా చూడాలని విజ్ఞప్తి చేసింది. ముఖ్యంగా అధిక డిమాండ్, విమాన సర్వీసుల్లో అంతరాయాలు, ఇతర అత్యవసర పరిస్థితుల సమయాల్లో ఛార్జీలను అధికంగా పెంచిన ఏ సందర్భాన్నైనా తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించింది. విమాన ఛార్జీలను పౌర విమానయాన శాఖ నిశితంగా పర్యవేక్షిస్తూనే ఉంటుందని పేర్కొంది. 60శాతం సీట్లపై అదనపు ఛార్జీలు విమాన టికెట్ల అదనపు ఛార్జీల విషయంలో ఇటీవలే కేంద్ర పౌర విమానయాన శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని విమానాల్లో కనీసం 60 శాతం సీట్లపై ఎలాంటి అదనపు ఛార్జీలు విధించకుండా ఉండేందుకు విమానయాన సంస్థలకు ఆదేశాలు జారీ చేసింది. ఆ అదేశాలపై దేశీయ విమానయాన సంస్థలు అసహనం వ్యక్తం చేశాయి. ఈ నిర్ణయంతో టికెట్ల ధరలను పెంచాల్సిన పరిస్థితి వస్తుందని పేర్కొన్నాయి. ఈ మేరకు ఇండిగో, ఎయిరిండియా, స్పైస్‌జెట్‌లకు ప్రాతినిధ్యం వహిస్తున్న ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎయి ర్‌లైన్స్ కేంద్ర పౌర రాసింది. విమానాల్లో కనీసం 60 శాతం సీట్లపై ఎలాంటి అదనపు ఛార్జీలు విధించకుండా ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు తమ కీలక ఆదాయ మార్గానికి గండి కొట్టే విధంగా ఉన్నాయని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎయిర్‌లైన్స్ తెలిపింది. ఈ చర్యల వల్ల విమానయాన సంస్థలపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేసింది. తాము కోల్పోయిన ఆదాయాన్ని తిరిగి రాబట్టుకోవడానికి విమానయాన సంస్థలు ఛార్జీలు పెంచాల్సి వస్తుందని పేర్కొంది. ప్రయాణికుల ప్రయోజనం కోసం తీసుకున్న నిర్ణయం చివరికి వారికే ప్రతికూలంగా మారే అవకాశం ఉందని చెప్పింది. ఈ నిర్ణయం తరచుగా విమానాల్లో ప్రయాణించేవారికి మరింత నష్టం చేకూరుస్తుందని అభిప్రాయపడింది. ధరల నిర్ణయం, సీట్ల కేటాయింపు అనేవి కీలకమైన వ్యాపార నిర్ణయాలని స్పష్టం చేసింది.

## ఘోర ప్రమాదం.. డ్రైవర్ నిద్రమత్తు కారణంగా నలుగురి మృతి




**కర్ణాటక:** బెంగళూరు- మైసూరు జాతీయ రహదారిపై ఘోర ప్రమాదం జరిగింది. బస్సు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టడంతో నలుగురు అక్కడికక్కడే మృతిచెందగా.. మరో ఇద్దరికి తీవ్రగాయాలు అయ్యాయి. కేరళ నుంచి బెంగళూరుకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకుంది. బస్సు డ్రైవర్ నిద్రలోకి జారుకోవడంతో ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. మృతుల్లో కేరళకు చెందిన మహమ్మద్ పరాన్(22), రఫీజ్(45), బెంగళూరు వాసులు రషీద్(45), సాకిర్(27) ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. గాయపడిన వారిని చన్నపట్న ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రమాదం గురించిన మరింత సమాచారం తెలియాల్సి ఉంది.

# పశ్చిమాసియా సంక్షోభాన్ని పరిష్కరించేందుకు ‘విశ్వగురు’ మోదీ ఎందుకు ప్రయత్నించట్లేదు



**న్యూ ఢిల్లీ :** పశ్చిమాసియాలో నెలకొన్న సంక్షోభాన్ని పరిష్కరించేందుకు దౌత్యపరమైన చొరవ కోసం స్వయం ప్రకటిత ‘విశ్వగురు’ అయిన భారత ప్రధాని నరేంద్ర మోదీ బ్రిక్స్ సదస్సును ఎందు కు ముందుకు తీసుకెళ్లడం లేదని కాంగ్రెస్ మండిపడింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యా హులను వ్యతిరేకించడం మోదీకి ఇష్టం లేదని ఆరోపించింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్) జైరాం రమేశ్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు“ఈ ఏడాది చివర్లో భారత్ అధ్యక్షతన ఢిల్లీలో 18వ వార్షిక బ్రిక్స్ సదస్సు జరగనుంది. ఇందులో బ్రెజిల్, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికా, అర్జెంటీనా, ఈజిప్ట్, ఇథియోపియా, సౌదీ అరేబియా, ఇరాన్, యూఏఈ సభ్య దేశాలుగా ఉన్నాయి. పశ్చిమాసియా సంక్షోభాన్ని, దాని ప్రభావాలను ఎదుర్కోవడానికి ఒక దౌత్యపరమైన చొరవ తీసుకునేందుకు ఉద్దేశించిన శిఖరాగ్ర సమావేశాన్ని స్వయం ప్రకటిత ‘విశ్వగురు’ అయిన ప్రధాని మోదీ ఎందుకు ముందుకు తీసుకెళ్లడం లేదు? దీన్ని బట్టి మోదీకి యూఎస్ అధ్యక్షుడు ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహులను వ్యతిరేకించడం ఇష్టం లేదని స్పష్టంగా అర్థమవుతోంది” అని జైరాం రమేశ్ విమర్శిం చారు.‘ఈ ఏడాది అమెరికాలో జరగబోయే జీ20 సమ్మిట్ వల్ల నో యూజ్’పశ్చిమాసియాలోని పరిస్థితులపై చర్చించడానికి భారత ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ నాయకులకు ఫోన్ కాల్స్ చేస్తున్నారని జైరాం రమేశ్ తెలిపారు. “ఈ సంభాషణలలో మన ఎల్ సుప్రీమోకు (మోదీకి) ఆలింగనాలు ఉండవు. చేతి వేలు ఊపుతూ, జ్ఞానబోధ చేస్తూ ఫొటోలు దిగే అవకాశాలు ఉండవు.

# హర్మూజ్‌ను దాటిన భారత నౌకలు జగ్ వసంత్, పైన్ గ్యాస్



**న్యూఢిల్లీ:** పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్‌కు చెందిన రెండు నౌకలు హర్మూజ్ జలసంధిని దాటి అంతర్జాతీయ జలాల్లోకి ప్రవేశించాయి. పెర్షియన్ గల్ఫ్ నుంచి భారత నౌకలు జగ్ వసంత్, పైన్ గ్యాస్ అనే రెండు ఎల్పీజీ నౌకలు సోమవారం ఉదయం హర్మూజ్‌ను దాటాయి. త్వరలోనే ఈ నౌక ఓ దేశీయ పోర్టులకు చేరనున్నట్టు కేంద్ర ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. దేశీయంగా గ్యాస్ కొరత నేపథ్యంలో ఈ నౌకల రాకతో గ్యాస్ లభ్యత పెరిగే అవకాశమున్నట్టు చెబుతున్నారు. ఫిబ్రవరి 29న ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ సంయుక్త దాడుల అనంతరం హర్మూజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంతో నౌకల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తలెత్తాయి. వందలాది నౌకలు ఇరాన్-ఒమన్ మధ్యన నిలిచిపోయాయి. భారతదేశం దౌత్య చర్యలతో శివాలిక్, నందాదేవి నౌకలు సురక్షితంగా గత వారం గుజరాత్‌కు చేరుకున్నాయి. ఇంధన భద్రత, గల్ఫ్‌లో భారతీయుల సేఫ్టీకి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుత సంక్షోభం ప్రభావం పడిన ఎక్స్‌పోర్టర్లకు రూ.497 కోట్ల రిలీఫ్ ప్యాకేజీని కూడా కేంద్రం ప్రకటించింది.‘ఇది మనకే కాదు, యావత్ ప్రపంచానికి పరీక్షా సమయం. మన నాయకులు ఎప్పటికప్పుడు సంబంధిత నాయకులతో సంప్రదింపులు సాగిస్తున్నారు. కువైట్ వంటి దేశాలతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, సీనియర్ నేతలు ఎప్పటికప్పుడు మాట్లాడుతు న్నారు’ అని విదేశాంగ శాఖ రణ్‌ధీర్ జైశ్వాల్ తెలిపారు.

# ఇరాన్‌కు కశ్మీరీలు భారీ సాయం నగదు, బంగారం, నిత్యావసరాలు విరాళం కృతజ్ఞతలు తెలిపిన ఎంబసీ



**శ్రీనగర్:** అమెరికా-ఇజ్రాయెల్ కలిసి ఇరాన్‌పై దాడి చేయడంతో పశ్చిమాసి యాలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. ప్రతీకార దాడులతో యుద్ధం మరింత తీవ్రమ వుతోంది. ఈ దాడుల వల్ల ఇరాన్‌లోని చాలా ప్రాంతాలు దెబ్బతిన్నాయి. పాఠశాలలు, భవ నాలు, ఆస్పత్రులు ధ్వంసమయ్యాయి. ఈ యు ద్ధం వల్ల ఇప్పటికే 1000 మందికి పైగా ప్రా ణాలు కోల్పోయారు. అనేక మంది నిరాశ్ర యులు అయ్యారు. ఈ క్రమంలో ఇరాన్?కు జమ్ముకశ్మీర్‌లోని ప్రజలు భారీ సాయం అందించేందుకు ముందుకొచ్చారు. నగదు, బంగారు ఆభరణాలు, రాగి పాత్రలు వంటి పంపించారు. ఇందుకు భారత్‌లోని ఇరాన్ రాయాబార కార్యాలయం కృతజ్ఞతలు తెలిపింది. యుద్ధంతో ప్రభావితమైన ఇరాన్ ప్రజలకు సహాయం చేయ డానికి కశ్మీర్ ప్రజలు పెద్ద ఎత్తున విరాళాల సేకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముఖ్యంగా షియాలు అధికంగా ఉన్న బుద్గామ్, బారాముల్లా జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని మొద లుపెట్టారు. రంజాన్ మరుసటి రోజు ఆదివారం భారీ విరాళాలు వచ్చాయి. ప్రజలు నగదు మాత్రమే కాకుండా బంగారు ఆభరణాలు, పశువులు, సంప్రదాయ రాగి పాత్రలు వంటి విలువైన వస్తువులను కూడా విరాళంగా అందించారు. ఇంటింటికీ వెళ్లి సేకరణఇరానీయులకు సాయం చేసేందుకు ఇంటింటికి వెళ్లి విరాళాలు సేకరించారు. ఈ విరాళాల సేకరణ కార్యక్రమంలో పిల్లల దగ్గర నుంచి పెద్ద వరకు, మహిళలు, పురుషులు అందురు పాల్గొన్నారు. మహిళలు తమ బంగారు ఆభరణాలను విరాళంగా ఇచ్చారు. అలాగే ఇళ్లలోని విలువైన వస్తువులను, కొందరు తమ పశువులను కూడా సాయంగా ఇచ్చారు. పిల్లలు సైతం తమ పొదుపు నగదును, ఈద్ సందర్భంగా పొందిన డబ్బును ఇచ్చారు.’వారికి సాయం చేయడం మన బాధ్యత’ఇరాన్ ప్రజలకు సాయం చేయడానికి ఈ విరాళాల కార్యక్రమాన్ని చేపట్టినట్లు శ్రీనగర్‌లోని రైనావారి ప్రాంతానికి చెందిన అజాబ్ అహ్మద్ ఓ వార్త సంస్థకు తెలిపారు.

Printed, Published & Owned by BATTU LAXMI NARAYANA ; Printed at BATTU PRINTERS, PLOT NO 30 ROAD NO 2, MADHRA NAGAR MANSURABAD LBNAGAR R R DIST , TELANGANA,
Published from BATTU PUBLICATIONS, H.NO PLOT NO 30 ,ROAD NO 2, MADHRA NAGAR, MANSURABAD ,LBNAGAR, R R DIST. Editor: BATTU LAXMI NARAYANA, CELL:9951693876